# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 113 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 26 - ఏప్రిల్ - 2025


### రేవంత్ శాంతి ర్యాలీలో అసదుద్దీన్ ఒవైసీ..

## కాంగ్రెస్ నిరసనకు సంఘీభావం

- ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.
- దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ జరపాలని నిర్ణయించారు.
- బాధితులకు అండగా నిలబడాలని నిర్ణయించారు.
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు.



జమ్మూకశ్మీర్ : జమ్మూకశ్మీర్ పెహల్గాం ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లోని పీపుల్ ప్లాజా వద్ద తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్ఐఎమ్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ వద్దనున్న ఇందిరా గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ చేశారు. ఉగ్రదాడి నేపథ్యంలో నిన్న ఢిల్లీలో ఏఐసీసీ నాయకులు సమావేశం అయ్యారు. బాధితులకు అండగా నిలబడాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా కొవ్వొత్తుల ర్యాలీ జరపాలని నిర్ణయించారు. అన్ని రాష్ట్రాల్లో, డివిజన్లలో శాంతి ర్యాలీ చేపట్టాలని.. ఇందులో నేతలు, కార్యకర్తలంతా పాల్గొనాలని ఏఐసీసీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. అందులో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. మరోవైపు.. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనలో మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా కీలక నేతలు పాల్గొన్నారు. మిగతా..2లో

## అప్పుడు కూడా నాకు పౌరుషం రాకపోతే నేను తెలంగాణ బిడ్డనే కాదు




- ముఖ్యమంత్రి ఇప్పటికీ ప్రతిపక్షంలో ఉన్నట్లే భావిస్తున్నారు
- 500 రోజులు గడిచినా హామీల అమలుపై మేం మాట్లాడొద్దా?
- భవిష్యత్తు సంకీర్ణ ప్రభుత్వాలదే - కేటీఆర్?తో ఈటీవీ భారత్? ప్రత్యేక ముఖాముఖి

హైదరాబాద్ : 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న గులాబీ జెండా మరో 50 సంవత్సరాల పాటు కూడా

### సోనియా, రాహుల్ లకు నోటీసులు

## ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ




- నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసుల జారీ వాయిదా.
- లోపాలు సరిచేసి, మరిన్ని పత్రాలు ఇవ్వాలని ఈడీకి ఢిల్లీ కోర్టు ఆదేశం
- కేసు తదుపరి విచారణ మే 2కు వాయిదా

ఢిల్లి : నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈడీ సమర్పించిన పత్రాల్లోని లోపాలను సరిదిద్దాలని, కేసుకు సంబంధించి మరింత నిర్ధారణతో మిగతా..2లో

## రేవంత్ రెడ్డి శాంతి ర్యాలీ.... పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ

- జమ్మూకశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో నిరసన
- తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజా వద్ద శాంతి ర్యాలీ
- పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ
- పీపుల్స్ ప్లాజా నుంచి ట్యాంక్ బండ్ పై ఇందిరా గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన
- ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఈ కార్యక్రమం

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ సమీపంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లో శాంతి ర్యాలీ జరిగింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాన్ని పీపుల్స్ ప్లాజా వద్ద నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఈ ర్యాలీలో పాల్గొని ఉగ్రవాద చర్యలను ఖండించారు. ఈ శాంతి ప్రదర్శన పీపుల్స్ ప్లాజా నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్‌పై ఉన్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొనసాగింది. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బాధితులకు సంఘీభావం తెలపాలని, ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని




- దిల్లీలో ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ
- మే 2న అమరావతి పున:ప్రారంభ పనులకు మోదీని ఆహ్వానించిన సీఎం
- లక్ష కోట్ల పనుల ప్రారంభానికి సూచికగా ప్రధాని మోదీ పైలాన్ ఆవిష్కరించనున్నారు.
- మే 2వ తేదీన అమరావతి పునఃప్రారంభ పనులకు మోదీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.
- రాష్ట్ర ప్రభుత్వం తరపున తమ మద్దతు ఉంటుందని ప్రధానికి స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీతో

## చంద్రబాబు భేటీ




ఢిల్లి: దిల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రదాడిని చంద్రబాబు తీవ్రంగా ఖండించారు. కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా రాష్ట్ర ప్రభుత్వం తరపున మిగతా..2లో

### వారిని వెతికి వెనక్కి పంపండి.. అన్ని రాష్ట్రాల సీఎంలకు

## అమిత్ షా కీలక ఆదేశం..!

- భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ ప్రజలు ఏప్రిల్ 27 లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు.
- అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఫోన్ చేశారు.
- పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్‌పై కేంద్రం కఠిన నిర్ణయాలకు సిద్ధమయ్యింది
- భారత పౌరులు కూడా పాకిస్తాన్‌కు వెళ్లవద్దని, పాకిస్తాన్‌లో ఉన్న భారతీయ ప్రజలు త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించారు.




పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. దాడి జరిగిన మరుసటి రోజే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పాకిస్తానీ వీసాలను నిలిపివేయడం వంటి అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో, భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ ప్రజలు ఏప్రిల్ 27 లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. హోం మంత్రిత్వ శాఖ ఇప్పుడు మరో పెద్ద నిర్ణయం తీసుకుంది. పాకిస్తానీయులందరినీ బహిష్కరించాలని, పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని సూచనలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం తర్వాత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని కోరారు. ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా మాట్లాడారు. మిగతా..2లో

### హైదరాబాద్‌లో 208 మంది పాకిస్థాన్ జాతీయులు... ఈ నెల 27లోగా వెళ్లిపోవాలి

## తెలంగాణ డీజీపీ




- నగరంలోని పాకిస్థాన్ వాళ్ల వీసాలు రద్దయ్యాయన్న డీజీపీ
- అటారీ బోర్డర్ 30 వరకే తెరిచి ఉంటుందన్న డీజీపీ
- మెడికల్ వీసాదారులకు 29 వరకే గడువు ఉందన్న డీజీపీ

### పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి

## శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్

- సొంత నియోజకవర్గంపై పవన్ కల్యాణ్ దృష్టి
- 30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్




అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి మిగతా..2లో

### భారత్, పాకిస్తాన్ మధ్య

## ఉద్రిక్తతలు

### రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం

- దౌత్య సంబంధాలను తగ్గించడం వంటి కఠినమైన చర్యలు తీసుకుంది భారత ప్రభుత్వం.
- ఇండియా చేపడుతున్న చర్యలు ప్రపంచ భద్రతకు కూడా అవసరమని భావిస్తున్నాయి.
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మన దేశ వైఖరిని సమర్థిస్తాయి.




పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరు కున్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందని భారతదేశం ఆరోపించింది. సింధు జల ఒప్పందాన్ని నిలిపి వేయడం,

# సంపాదకీయం

## పిల్లపామును పెంచి పోషిస్తున్న హఫీజ్ సయ్యద్!

పహల్గాంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు నరమేధం జరిపి 26 మందిని పర్యాటకుల్ని పొట్టనబెట్టుకున్నారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత.. కశ్మీర్‌లో జరిగిన అతిపెద్ద ఉగ్రదాడి ఇదే కావడం గమనార్హం. అయితే లష్కర్-ఇ-తోయిబా తరఫున కరడుగట్టిన టీఆర్‌ఎఫ్ గ్రూప్ ఈ ఘాతుకానికి పాల్పడగా.. ఆ సంస్థ కదలికలపై భద్రతా ఏజెన్సీలు ఓ అంచనాకి వచ్చాయి. లష్కరే తోయిబా విష సర్పానికి పుట్టిన పిల్ల పామే.. ద రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్). 2019లోనే ఇది పుట్టింది. ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా(హిజ్బుల్ ముహజిదిన్) వ్యవహరిస్తున్నారు. ఈ ఇ?ద్దరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తు?న్నారనే అభియోగాలు ఉండనే ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్(టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు భావిస్తున్నాయి. తొలినాళ్లలో జిహాదీ పేరిట ఆన్‌లైన్‌లో సంస్థ పోస్టులు చేసేది. కశ్మీరీలు భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదంలో చేరేలా గప్‌చుప్ ప్రచారాలు చేసేది. ఉగ్ర కార్యకలాపాల కోసం ఆన్‌లైన్ ద్వారా యువతను నియమించుకునేది. ఆయుధ, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి చర్యలకు పాల్పడింది. ఆ సమయంలో ఈ గ్రూప్ కార్యకలాపాలను కట్టడి చేసేందుకు జమ్ము పోలీసులు చేసిన ప్రయత్నాలేవీ పెద్దగా ఫలించలేదు. ఆ తర్వాత హిజ్బుల్ ముహజిదిన్, లష్కరే తొయిబా సభ్యులతోనే చాన్నాళ్లు నడిచింది. కానీ, ఆ తర్వాతే ఈ గ్రూపులో విదేశీ ఉగ్రవాదుల చేరిక క్రమంగా పెరుగుతూ వచ్చింది. వీళ్లకు కశ్మీర్ నుంచి స్థానిక ఉగ్రవాదుల మద్దతు లభిస్తూ వస్తోంది. అలా.. ఈ సంస్థ కశ్మీర్ లోయలో చాలా కాలంగా యాక్టివ్‌గా ఉంది. 2023లో కేంద్రం హెూం శాఖ ఈ గ్రూప్‌పై విషేధం విధించింది. ఇంతకుముందు.. సోనామార్గ్, బూటా పాత్రి, గందర్బల్ దాడులకు ఈ సంస్థే కారణమని భద్రతా సంస్థలు బలంగా నమ్ముతున్నాయి. కిందటి ఏడాది అక్టోబర్‌లో బూటా పాత్రి ఇద్దరు సైనికులు సహా నలుగురిని ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నారు. అదే నెలలో సోనామార్గ్ టన్నెల్ పనులు జరుగుతున్న ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో ఆరుగురు కార్మికులు, ఓ డాక్టర్ చనిపోయారు. పహల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాది హషీమ్ మూసా.. సోనామార్గ్ దాడిలోనూ పాల్గొన్నట్లు స్పష్టంగా తేలింది. అయితే సోనామార్గ్ ఘటన తర్వాత.. ఎల్ఈటీ ఏప్లస్ కేటగిరీ ఉగ్రవాది జునైద్ అహ్మద్ భట్‌ను డిసెంబర్‌లో దాచిగామ్ వద్ద భద్రతా దళాలు మట్టుపెట్టాయి. ఇదే ఎన్‌కౌంటర్‌లో గ్రూప్ సభ్యులు సమీపంలోని అడవుల్లోకి పారిపోయారు. సాధారణంగా దాడులకు పాల్పడ్డాక టీఆర్ఎఫ్ గ్రూప్ సభ్యులు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతారు. దట్టమైన అడవుల్లో తలదాచుకుంటూ.. పాక్ నుంచి గ్రూప్ నేతలు ఆదేశాలు కోసం ఎదురు చూస్తుంటారు. టీఆర్ఎఫ్‌ను తన కనుసన్నల్లోనే నడిపిస్తున్న హఫీజ్ సయ్యదే.. పహల్గాం దాడికి మాస్టర్ మైండ్ హఫీజ్ సయ్యదే అయి ఉండొచ్చని నిఘా సంస్థలు భావిస్తున్నారు. ఏప్రిల్ 24వ తేదీన.. గురువారం జమ్ము కశ్మీర్ పోలీసులు ఉగ్రవాదులకు సంబంధించిన స్కెచ్‌లు రిలీజ్ చేశారు. అందులో హషీమ్ మూసా అలియాస్ సులేమాన్, అలీ బాయి అలియస్ తల్హా పాకిస్థానీలుగా జమ్ము పోలీసులు ప్రకటించారు. మిగతా ఇద్దరు అబ్దుల్ హుస్సేన్ తోకర్, అసిఫ్‌లు స్థానికులేనని ప్రకటిచారు. ఈ ఇద్దరూ 2018లో కశ్మీర్‌కు వెళ్లి.. ఎల్ఈటీలో శిక్షణ తీసుకున్నారు. ఆ తర్వాత టీఆర్ఎఫ్‌లో సహాయకులుగా చేరి.. పహల్గాం మారణ హెూమంలో భాగం అయ్యారు.

సైనికుల దుస్తుల్లో వచ్చిన టీఆర్ఎఫ్ ఉగ్రవాదులు.. బైసరన్ లోయలోని పిక్నిక్ స్పాట్‌లో మూడు వేర్వేరు ప్రాంతాలను ఎంచుకుని దాడికి పాల్పడ్డారు. తొలుత పర్యాటకులతో చాలాసేపు వాళ్లు మాట్లాడారు. ఆ తర్వాత పర్యాటకుల్లో ఐదుగురిని ఒక చోట చేర్చి చంపారు. మైదానంలో మరో ఇద్దరిని కాల్చి చంపారు. పారిపోతున్న క్రమంలో.. ఫెన్సింగ్ వద్ద ఇంకొందరిని కాల్చి చంపారు. ఫెన్సింగ్ దూకిన వాళ్లు ప్రాణాలతో బయటపడగలిగారు.

# ఐక్యత వర్తమాన అవసరం



ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం. నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం 80 శాతం వరకూ ఆధారపడి వుంటుంది. పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే. ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. 2021లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అర్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. 2016లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, 2019లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే. కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం 7,000 మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం 76 మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో 59 మంది బయటివారు కాగా, కేవలం 17 మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత 35 యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. 2001 సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా 4,011 మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య 127. కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి. మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# తెలంగాణ దారిదీపం గులాబీ జెండా



16 నెలల కాంగ్రెస్ పాలనలో మళ్లీ గతం పునరావృతమవుతుండటం శోచనీయం. తొమ్మిదిన్నరేండ్లలో స్వరాష్ట్ర తెలంగాణ సాధించిన విజయాలన్నీ తెరమరుగవుతూ మళ్లీ తెలంగాణ పరాధీనంలోకి జారిపోతుండటం విషాదకరం. మరెందుకీ వ్యత్యాసం? ఎక్కడుందీ లోపం? పాలనా విధానాల్లో ఉన్నదేమిటీ? ఏలికల్లో లోపించిందేమిటీ? జాతీయ పార్టీలు అనుసరిస్తున్న అభివృద్ధి విధానాలకు.. అమలుచేస్తున్న వ్యూహాల్లో ఎందుకింత వైరుధ్యం? ఇదీ నేడు సగటు తెలంగాణ పౌరుడి ఆవేదన, ఆక్రోశం. ఒక వైపు వలసాంధ్రుల దోపిడీ.. మరోవైపు ఏలికల సంస్కరణల రాపిడి. వెరసి 'తాగబోతే నీళ్లు లేవు తుమ్మెదాలో/ తడిగొంతులారిపాయె తుమ్మెదాలో/ రాక రాక నల్ల వస్తే తుమ్మెదాలో/ ఒక్క బిందె నిండదాయె తుమ్మెదాలో', 'తలాపునా పారుతుంది గోదారి.. నీ చేను.. నీ చెలక ఎడారి', 'పల్లె పల్లెనా పల్లేర్లు మొలిసె తెలంగాణలోనా.. మన పంట చేలలోనా', 'అమ్మా తెలంగాణమా ఆకలి కేకల గానమా', 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు', 'వాగు ఎండిపాయెరో.. పెద్దవాగు తడి పేగు ఎండిపాయెరో'.. ఇలా ఎన్నో.. ఎన్నెన్నో తెలంగాణ ఏర్పాటు ముందువరకూ తెలంగాణ జన దీనజీవన స్థితిగతులను.. మన్నుకొట్టుకుపోయిన ఊళ్లను.. మనుషులను.. అక్షరబద్ధం చేసిన పాటలు ఎన్నో. తెలంగాణ దుఃఖాన్ని.. కష్టాన్ని.. నష్టాన్ని దర్పణం పట్టినవి మరెన్నో. తెలంగాణ వలపోతలను.. తలపోతలను ఎలుగెత్తి నినదించినవి ఇంకెన్నో పాటలు. అట్లాంటి విషమ పరిస్థితుల్లో%ా% ఆగమై.. అతలాకుతలమైన తెలంగాణ పల్లెకు ఆలంబనగా నిలిచింది గులాబీ జెండా. బతుకుపై.. భవిష్యత్తుపై భరోసా నింపింది. ప్రగతి కోసం.. జాతి అస్తిత్వ పోరు కోసం భుజం కలిపింది, కదం తొక్కింది. తెలంగాణ సబ్బండ వర్గాలను కదిలించింది. యావత్ భారతాన్ని ఒప్పించి స్వరాష్ట్ర కలను సాకారం చేసి చూపింది. పాలనా పగ్గాలను చేపట్టినా ఆ ఉద్యమ స్ఫూర్తిని కేసీఆర్ నేతృత్వంలో గులాబీ సర్కార్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో చూపింది. దశాబ్దాలుగా పల్లె పల్లెన మార్మోగిన కరువు పాటల ఔచిత్యాన్ని పూర్తిగా తుడిచేసింది. ఆ రాతలను చెరిపేసింది. జీవన దృశ్యాలను మార్చేసింది. మండుటెండల్లో తడలు గొడుతున్న చెరువులు.. ఊటలు జాలువారుతున్న వాగులు.. కనుచూపు మేర తలలూపుతున్న పచ్చని పైర్లు.. ధాన్యపు రాసులు.. సొంత ఊళ్లకు చేరుతున్న వలసజీవులు.. ప్రగతి వికాసం పొందుతున్న పల్లెలు.. పెరుగుతున్న జీవన ప్రమాణాలు. నాటి, నేటి తెలంగాణ స్పష్టమైన, పరిణామాత్మక, గుణాత్మక మార్పును చూపింది. అభివృద్ధి సూచికలు.. వరిస్తున్న అవార్డులే అందుకు తార్కాణాలు. ఘనత వహించిన ఏలికల కంటే భిన్నంగా కేసీఆర్ చేసిందేమిటి మరి? తెలంగాణే కాదు ఏ రాష్ట్రమైనా, దేశమైనా, ఏ రంగమైనా ఎదగాలంటే మొదట ఆ రాష్ట్రంలో ఉత్పత్తి పెరగాలి. ఉత్పత్తి అనేదే సమస్త రంగాల అభివృద్ధికి, అవకాశాలకు పునాది. మరి ఉత్పత్తికి ప్రధానమైంది జలవనరులు. దాన్ని అర్థం చేసుకొని అమలుచేస్తే చాలు అభివృద్ధి సాగిపోతుంటుంది. ఒకనాడు ఆ నీటి వనరులు లేకపోవడం వల్లే తెలంగాణ వాకిలి పొక్కిలైంది. ఇది తెలంగాణకు స్వానుభవ పాఠం. అందుకే తెలంగాణ తన భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక జీవన విధానానికి అనుగుణమైన అభివృద్ధి విధానాన్ని ఎంచుకున్నది. విభిన్న ఆలోచనలతో, పోటీ ప్రపంచానికి అవసరమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. వ్యావసాయిక రాష్ట్రాన్ని ఆ రంగం ద్వారానే అభివృద్ధి చేసే విధానాలను అమలుచేసింది. అందుకు అవసరమైన మౌలికరంగాల్లో ఈ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో భారీగా పెట్టుబడులను పెట్టింది. ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యాన్నిస్తూ నీటి వనరులను ఒడిసిపట్టింది. ఫలితంగానే తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి పెరిగింది. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. ఆదాయాలు పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. అంతిమంగా అది రాష్ట్ర పురోగమనానికి బాటలు వేసింది. పారిశ్రామికరంగం విస్తరణకూ దోహదపడింది. సమస్త రంగాలు పునర్వికాసం పొందుతుండటం గమనార్హం. అంతేకాదు, తెలంగాణ జాతిలో నిద్రాణమై ఉన్న శక్తులన్నింటినీ చైతన్యీకరించింది. కిందిస్థాయి ప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన పథకాలను, అభివృద్ధి విధానాలను అమలుచేసింది. సంపద పెంచుతూ, సబ్బండ వర్గాలకు సమంగా పంచుతూ, అభివృద్ధిలో భాగస్వాములను చేస్తూ ముందుకుసాగుతూ సత్ఫలితాలను సాధించింది. ప్రత్యామ్నాయ రాజకీయ, సామాజిక, ఆర్థిక ఎజెండాను రూపొందించుకోవడమే గాక, సమర్థవంతమైన పాలనను అందిస్తూ అందరి మన్ననలు పొందింది. యావత్ భారతావని దృష్టిని ఆకర్షించడమే కాదు, నవ భారతావనికి బీఆర్ఎస్ పాలనా విధానాలే దారిదీపమై నిలిచాయి. రైతుబంధు పథకం ఒక్కటే నిదర్శనం. కానీ, మళ్లీ తెలంగాణను కాంగ్రెస్ కారుమబ్బులు ఆవహించాయి. గడిచిన 16 నెలల పాలనలో మళ్లీ గతం పునరావృతం అవుతుండటం శోచనీయం. మళ్లీ తెలంగాణ పరాధీనంలోకి జారిపోతున్నది. తొమ్మిదిన్నరేండ్లలో స్వరాష్ట్రం తెలంగాణ సాధించిన విజయాలన్నీ తెరమరుగవుతున్నాయి. భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతున్నది. మరెందుకీ వ్యత్యాసం? ఎక్కడుంది లోపం? ఎవరిదీ పాపం? పాలనావిధానాల్లో ఉన్నదేమిటీ? ఏలికల్లో లోపించిందేమిటీ? జాతీయపార్టీలు అనుసరిస్తున్న అభివృద్ధి విధానాలకు.. అమలుచేస్తున్న వ్యూహాల్లో ఎందుకింత వైరుధ్యం? ఇదీ నేడు సగటు తెలంగాణ పౌరుడి ఆవేదన. ఆక్రోశం. నేటి ఆలోచన. వాటిని తప్పక చర్చించుకోవాలి. అది అవసరం. అత్యావశ్యకం. అంతేకాదు, అందుకు కారణాలు కూడా సుస్పష్టం. ఢిల్లీ ఏలికల గాలివాటు గమనం? ఓట్ల రాజకీయం.. సీట్ల పంపకాలు, కూటములు.. ఓటములు, గెలుపులు తప్ప మరేదీ పట్టని వైనం. ఒక నిర్దిష్టమైన అభివృద్ధి విధానం, ప్రగతిపై పట్టింపు లేనితనం. భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణమైన, ప్రయోజనకరమైన, ప్రగతికారకమై న విధానాలను కాంగ్రెస్ విస్మరించడమే. ప్రగతి పురోగమానికి ఊతమిచ్చే మౌలిక వసతుల కల్పనను పూర్తిగా పక్కనపెట్టడమే. ఫలితంగానే తెలంగాణ ప్రగతి కుంగుబాటుకు కారణమనేది సత్యం. అందులో ఎలాంటి సందేహమూ లేదు. గులాబీ జెండా అనుసరించిన అభివృద్ధి విధానమే తెలంగాణకు అనివార్యం. అదే తెలంగాణ పురోగమనానికి అనుసరణీయ మార్గం. జై తెలంగాణ. జైజై కేసీఆర్. జైజైజై బీఆర్ఎస్

# రేపటి నుంచి పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు



ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీల్లో పీహెచ్‌డీ ప్రవేశాలకు సంబంధించిన పరీక్షను శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలను మూడు రోజుల పాటు మూడు సెషన్లలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షల కోసం మొత్తం 9,747 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు కేంద్రాలను హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రానికి పరీక్ష ప్రారంభమయ్యే 90 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని స్పష్టం చేశారు.

### 6వ తేదీ నుంచి బీసీఏ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

### ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీల ఖరారు

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఇంటలెక్చువల్ డిసేబిలిటీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును వచ్చే నెల 2వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 5వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

### బీ ఫార్మసీ పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

బీ ఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) మ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు. ఈ రివాల్యుయేషన్ కు ఒక్కో పేపర్కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీలోగా టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందగోరేందుకు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 28వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రవేట్, కార్పొరేట్

## విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి .

## రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన జిల్లా కార్యదర్శి మహేష్




కర్నూలు : : జిల్లా విద్యాశాఖ అధికారి కి రిపబ్లిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు విద్యా సంవత్సరానికి ముందుగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి అనుమతులు లేకపోయినా జిల్లాలో కార్పొరేట్ విద్యాసంస్థలు తమకు ఇష్టం వచ్చినట్లు రంగు రంగు కరపత్రాలను పంచుతూ తప్పుడు ప్రచారము చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రలోభలకు గురిచేస్తూ ముందస్తు అక్రమ అడ్మిషన్లు చేస్తున్నారని అలాచేస్తున్నా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పట్ల జిల్లా లోని విద్యాశాఖ అధికారులు ఏమి తెలియనట్లుగా వ్యవహరించడాన్ని చూస్తూ ఉంటే ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్నట్లు అర్థం అవుతుందని తెలిపారు. అక్రమ అడ్మిషన్లు చేయడమే కాకుండా కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రచారం చేసుకుంటున్నారని తెలిపారు. అలాగే విద్యాసంస్థలలో పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్, బెల్ట్, షూ, మరియు ఇతర స్టేషనరీలు తప్పనిసరిగా మా స్కూల్లోనే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులనూ ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఇలా చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తింపు రద్దు చేయాలని. విద్యా సంస్థల అవలంబిస్తున్న ధోరణిని నియంత్రించకపోతే భవిష్యత్తులో కార్పొరేట్ విద్యాసంస్థలపై అడ్మిషన్ల పేరుతో పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారని టార్గెట్ ఇచ్చి మరి ముందస్తు అక్రమ అడ్మిషన్ చేస్తున్నారని ప్రభుత్వం చొరవ తీసుకొని నియంత్రించకపోతే భవిష్యత్తులో చిన్న బడ్జెట్ ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో మూతపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.

# కమాటి,కుడుముల అంకమ్మ మృతి.

## (జవహర్ నాయక్:- గిరిజన సంక్షేమ సంఘం నాయకులు)





ఆత్మకూరు :ఆత్మకూరు:- నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం కొట్టాల చెరువు గ్రామానికి చెందిన కుడుముల అంకమ్మ (వయస్సు 40 సంవత్సరాలు) మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు అని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు జవహర్ నాయక్ అన్నారు. గురువారం నాడు ఆత్మకూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంకమ్మ బైర్లూటి సాంఘిక సంక్షేమ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కమాటిగా పనిచేసేదని, ఎండాకాలం సెలవులు ఇవ్వడంతో సొంత గ్రామం కొట్టాల చెరువు కు పోవటం జరిగిందని. అంకమ్మ తొమ్మిదో నెల గర్భవతి ఈరోజు తెల్లవారు ఝామున స్టోక్ రావటంతో ఆత్మకూరు ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకొని పోవటం జరిగింది. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. అంకమ్మకు భర్త వలి,కుమారుడు దరగయ్య (16 సంవత్సరాలు),కుమార్తె ధరణి (15 సంవత్సరాలు) ఉన్నారు. అంకమ్మ మృతి చెంచు గిరిజనులకు తీరని లోటు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. అధికారులు వెంటనే స్పందించి మట్టి ఖర్చులకు గాను 25 వేల రూపాయలు,మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆమెకు వచ్చేటటువంటి డబ్బులు చెల్లించాలని, కుటుంబములో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సదాశివపురం జడ్పీ హైస్కూల్ టాపర్ నిరోష..!!

## టాపర్ నిరోషా ఉన్నత స్థాయికి ఎదగాలి..!!

## ప్రధానోపాధ్యాయులు ఏఎస్ శంకర్ రెడ్డి



కేవీబీ పురం పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో తిరుపతి జిల్లా కెవిబి పురం మండలం సదాశివ పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎస్. నిరోషా టాపర్ నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు ఏ.ఎస్. శంకర్ రెడ్డి (ఎఫ్ ఎ సి) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీ కండ్రిగ గ్రామానికి చెందిన నిరోష ఎంతో క్రమశిక్షణ కలిగిన విద్యార్థిని అని, చదువుతోపాటు సంస్కారం ఉన్న విద్యార్థిని అని ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి తెలిపారు. నిరోషా 528 మార్కులతో టాపర్ గా నిలిచిందన్నారు. క్రమశిక్షణ మరియు చదువుపై ఉన్న శ్రద్ధ టాపర్ గా నిలిచిన నిరోష భవిష్యత్తులో కలెక్టర్ గా ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి మరియు సిఆర్ సి ప్రాథమిక పాఠశాలల కన్వీనర్ మూర్తి రమేష్ (వడ్డీ కండ్రిగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు) ఆకాంక్షించారు. అత్యుత్తమ మార్కులు సాధించి సదాశివపురం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ కు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన నిరోషాను ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు సిఆర్పి ప్రాథమిక పాఠశాలల కన్వీనర్ మూర్తి రమేష్ స్థానిక సర్పంచి రామ్మోహన్ వర్మ (కె వి బి పురం మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు) ఎస్ఎంసి చైర్మన్ పురుషోత్తం వైస్ చైర్మన్ అశ్విని ఎస్ఎంసి కమిటీ మెంబర్ రాము తదితరులు అశ్విని అభినందించారు.

# ప్రభుత్వ సర్వేల ఎఫెక్ట్...!!

## సచివాలయాల ముమ్మర తనిఖీలకు శ్రీకారం...!!

## సర్వేలు పూర్తి చేయడంలో ప్రత్యేక దృష్టి పెట్టండి...!!

## తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి..!!

## సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన ఎంపీడీవో రాధా రాణి

కెవిబిపురం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వివిధ రకాల సర్వే నిర్వహణను సిబ్బంది





ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని కే వి బి పురం మండలం ఎంపీడీవో రాధా రాణి దిశా నిర్దేశం చేశారు. కే వి బి పురం మండలంలో 19 సచివాలయాలు ఉన్న నేపథ్యంలో ఎంపీడీవో రాధా రాణి తనిఖీలు ముమ్మరం చేశారు. ఎప్పటికప్పుడు ఎంపీడీవో కార్యాలయంలో సమావేశాలు నిర్వహించి ఆదేశాలు జారీ చేయడమే కాకుండా ఆకస్మికంగా సచివాలయాలను తనిఖీల సైతం నిర్వహిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. సర్వే (10 రకాల సర్వే కొనసాగుతున్న నేపథ్యం) పూర్తి చేయడమే కాకుండా 19 సచివాలయ పరిధికి సంబంధించి ఏ గ్రామంలో కూడా వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య ఉత్పన్నమవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు కలిగి ఉండాలని సిబ్బందిని ఎంపిడిఓ రాధా రాణి ఆదేశించారు.



సచివాలయాల ముమ్మర తనిఖీ లో సిబ్బంది సమయపాలన, రికార్డుల పరిశీలన, సిస్టం పరిశీలన సైతం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని మిద్ది కండ్రిగ, ఆరే, సదాశివపురం, రాయిపేడు సచివాలయాలను ఆకస్మికంగా ఎంపీడీవో రాధా రాణి తనిఖీ నిర్వహించారు. ఎండలు మండుతున్న వేల ఉష్ణోగ్రత ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ఆరోగ్య కేంద్రాలు ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎల్లవేళలా ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటూ వడదెబ్బ తగలకుండా ముందస్తు జాగ్రత్తలు తెలపాలని అదేవిధంగా అనారోగ్యానికి గురైన వారికి వైద్యం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. కే వి బి పురం మండల ప్రజల సైతం ఎండల్లో జాగ్రత్తగా ఉండాలని అవసరమైతేనే ప్రయాణాలు చేయాలని సూచించారు. వేసవి దృశ్య ఆహార పదార్థాల విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో ఆరోగ్య కేంద్రాలు ఉన్న నేపథ్యంలో ప్రజలందరూ సైతం ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకోవాలని వేసవి దృష్ట్యా ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.

# ఆత్మకూరులో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ.



ఆత్మకూరు ఏప్రిల్ 25. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో పహాల్గామ్ఉగ్రవాది దాడులను నిర్వహిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేపట్టారు .కొవ్వొత్తుల తో ర్యాలీ నిరసన జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్28 మందిని పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి తిక్కయ్య దర్గా మీదుగా గౌడ్ సెంటర్ చేరుకొని గౌడ్ సెంటర్లో మానవహారంగా ఏర్పడి పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వి.హెచ్. పి నాయకులు మాట్లాడుతూ పహాల్గామ్ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా పరిగణిస్తూ పాకిస్తాన్ ఉగ్రవాదుల సంస్థలకు తీరని గుణపాఠం చెప్పాలని ప్రధానమంత్రికి డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన భారతమాత ముద్దుబిడ్డలు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు కులమతాలకు అతీతంగా ఉగ్రవాదుల దాడులకు వ్యతిరేకించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మలేరియా రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## :- డిప్యూటీ డిఎం మరియు హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి



పత్తికొండ :- మలేరియా రహిత సమాజాన్ని నిర్మించెందుకు అందరూ కృషి చేయాలని జిల్లా డిప్యూటీ డిఎం మరియు హెచ్ఓ డాక్టర్ రఘురామిరెడ్డి కోరారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లొ డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ప్రపంచ మలేరియా దినోత్సవం పై ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా మలేరియా వ్యాధి పై ప్రజలకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘురామిరెడ్డి గారు మాట్లాడుతూ "మలేరియా అంతం మనతోనే" అంశం పై ప్రజలకు వివరించారు. దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ,ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని,ఆడ అనాఫిలిస్ దోమ ద్వారా మలేరియా చలి, వణుకు తో కూడిన జ్వరము వస్తుందని ఆయన తెలిపారు. రక్త పరీక్షలు చేయించుకుని, మందులు వాడాలని, దోమలు పెరగకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలని, ఇంటి పరిసరాలలో రోళ్ళు, టైర్లు, కొబ్బరి బొండాలు, టెంకాయచిప్పలు, ప్లాస్టిక్ వస్తువులు లేకుండా చూడాలని, ఫ్రైడే డ్రైడే పాటించాలని, సాయంత్ర పూట వేపాకుపొగ వేసుకకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమములో మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, ప్రకాష్, వరలక్ష్మీ, ఉమామహేశ్వరి, అరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి, శంకరమ్మ, కలావతి, చైతన్య, వసుంధర, లక్ష్మీనరసమ్మ, రుద్రమ్మ, పుష్పాంజలి, లలిత, సుప్రియ, గౌషియభాను, ఐసీటీసీ సిబ్బంది కర్రెన్న , సురేష్, క్షయ ల్యాబ్ సూపర్వైజర్ మమత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచు గిరిజనుల గుడిసెలకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ.

(మాణిక్యమ్మ సెల చెంచు గిరిజనుల గుడిసెల కు టార్పాలిన్ పట్టాలు కప్పిన శ్రీ కే వెంకట శివ ప్రసాద్,పి ఓ, ఐ టి డి ఎ, తాసిల్దార్ శ్రీ కె.వి శ్రీనివాసులు, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల)




ఆత్మకూరు ఏప్రిల్ 25. : నల్లమల అడవుల్లో నివాసం ఉండే చెంచు గిరిజనులకు నంద్యాల జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ శ్రీమతి రాజకుమారి గణియ వారి ఆదేశాల మేరకు శ్రీశైలంలోని చెంచుగూడెం మాణిక్యమ్మ సెల వద్ద నివాసం ఉండే చెంచులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీశైలం ఐటీడీఏ శ్రీ కే వెంకట శివ ప్రసాద్, కె వి శ్రీనివాసులు తాసిల్దార్ శ్రీశైలం, రెడ్ క్రాస్ నంద్యాల జిల్లా చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల వారి చేతుల మీదుగా ఈరోజు 25 ఏప్రిల్ 2025వ తేదీన 30 చెంచు గిరిజనుల (అడవిబిడ్డలు) కుటుంబాలకు శ్రీశైలం సబ్ బ్రాంచ్ చైర్మన్ నాగ శేషయ్య ఆధ్వర్యంలో పంచడం జరిగింది. చెంచులు నివాసం ఉండేది అడవి ప్రాంతం కావున వర్షాలకు ఎండలకు ఇబ్బంది లేని విధంగా టార్పాలిన్ పట్టాలను చెంచు గుడిసెలపై కప్పి చెంచు గిరిజనులకు తగు సూచనలు చేయడం జరిగింది. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ వారు అందిస్తున్నవాటిని సద్వినియోగంగా వినియోగించుకుంటే భవిష్యత్ లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని చెంచుల అభివృద్ధికి రెడ్ క్రాస్ సొసైటీ తరుపున భవిష్యత్ కార్యక్రమాలు చేపడతామని, శ్రీశైలం లో శివరాత్రి,ఉగాది పర్వదినాలలో స్థానిక రెడ్ క్రాస్ సభ్యులు ఎంతో సేవలు చేశారని స్థానిక రెడ్ క్రాస్ కు అధికారులు సహకరిస్తే జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర కమిటీ సహకారంతో అడవి బిడ్డలకు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు

# చదువుకున్న యువత బాగుపడాలనే ఈ మెగా జాబ్ మేళా

## సత్యవేడు మెగా జాబ్ కు 17 కంపెనీలు రావడం సంతోషం

## అర్హత ఉన్న అందరికీ ఉద్యోగాలు రావాలి

## ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆకాంక్ష




సత్యవేడు: చదువుకున్న యువత బాగుపడాలన్న మంచి ఉద్దేశ్యంతోనే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం మెగా జాబ్ మేళా లను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం సత్యవేడు లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు ఎమ్మెల్యే హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం యువతను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మేళా కు మొత్తం 17 కంపెనీలు రావడం సంతోషం ఉందన్నారు. తల్లిదండ్రులు కష్టంతో చదువుకున్న మన ప్రాంత యువత అందరికీ ఉద్యోగ అవకాశాలు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సత్యవేడు నియోజకవర్గంలో శ్రీసిటీ ఉండడం, అందులో సుమారు 220 కంపెనీలు నెలకొల్పడం మన అందరి అదృష్టమన్నారు. మన ప్రాంతంలో చదువుకున్న యువత అందరికీ శ్రీ సిటీ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని, ఇందుకు శ్రీసిటీ సంపూర్ణ సహకారం అందిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత జల్సాలకు అలవాటు పడి పెడదారి పట్టకుండా చక్కగా చదువుకొని, ఉద్యోగం పొంది తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే అభిలషించారు. అలాగే ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు ఫించన్లు 4 వేలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ మే నెల నుండి కొత్తగా 90 వేల ఫించన్లు మంజూరు చేసి పంపిణీకి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం మెగా జాబ్ మేళా ద్వారా కంపెనీలకు చెందిన హెచ్.ఆర్ ప్రతినిధులు యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదువుకున్న యువత, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం, బిజెపి, జన సేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు.

## విద్యార్థులను శాలువల తో పూల బొకేల తో సన్మానించిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి.











ఆత్మకూరు పట్టణంలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. స్కూల్లో పదో తరగతి చదివే మొత్తం విద్యార్థులు 13 మంది ఉండగా 13 మంది విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. డి. అర్షియా 600/587 మార్కుల సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచారు. నీరజ కౌసల్య కు 600/580 మార్కులు,దిషంద్ర 600/571 మార్కులను సాధించారు. 600/550 మార్కులను సాధించినవారు 7 మంది ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి శాలువాలతో పూల బొకేలతో విద్యార్థులను సన్మానించి ప్రశంసలు కురిపించారు.

# చిన్మయ బాలల వేసవి సంస్కార సాధన శిబిరం.



:కర్నూలు : చిన్మయ మిషన్ కర్నూలు శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు .వెంకటరమణ కాలనీలో ఉన్న చిన్మయ ప్రభావాలి లో జరిగిన శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో పూజ్య స్వామిని సుప్రీమానంద సరస్వతి మాట్లాడుతూ ఏప్రిల్ 25 నుంచి మే 12 వరకు ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నామన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణ పొందిన విద్యార్థులకు చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో డ్రాయింగ్ ,శాస్త్రీయ నృత్యాలు ,భగవద్గీత పోటీలు, భక్తి గీతాలు పోటీలు, యోగా పోటీలు నిర్వహిం చనున్నామన్నారు.

# పాకిస్తాన్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి.

## - రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్




: కాన్పూర్ : లోక్ జాన్‌షక్తి పార్టీ రామ్ విలాస్ ఉగ్రవాదం యొక్క దిష్టిబొమ్మను కాల్చారు. పాకిస్తాన్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలనీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ డిమాండ్ చేశారు. జమ్మూ, కాశ్మీర్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడికి రెండు డజనుకు పైగా ప్రజల మరణం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని కలిగించింది. లోక్ జాన్‌షాక్తి పార్టీ రామ్ విలాస్ ఈ దాడిలో మరణించినవారికి నివాళి అర్పించడానికి కాన్పూర్ నగరంలోని నౌబాస్తాలోని గెలాక్సీ టవర్ నుండి కొవ్వొత్తి మార్చ్ తీసుకున్నారు. అధికారి నౌబాస్టా బైపాస్‌కు చేరుకున్న వెంటనే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆనంద్ సింగ్ నాయకత్వంలో ఉగ్రవాదం యొక్క దిష్టిబొమ్మను కాల్చారు. ఇందులో ఉగ్రవాద దాడితో తీవ్రంగా ఖండించబడిన రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆనంద్ సింగ్ మాట్లాడుతూ, భారతదేశంలో నివసిస్తున్న నేషనల్ వ్యతిరేక శక్తులపై కూడా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దాడిలో స్థానికులు పాల్గొన్నారని, వారికి కూడా శిక్ష విధించాలని ఆయన అన్నారు. అమాయక మరియు నిరాయుధ ప్రజలను చంపడం ద్వారా గొప్ప నేరాలు ఉండవు. పహల్గమ్, జమ్మూ, కాశ్మీర్‌లో ఉగ్రవాదులు ఈ నేరానికి పాల్పడ్డారు, ఈ ఘోరమైన సంఘటన మొత్తం భారతీయుల రక్తాన్ని చేసింది. భద్రతా లోపం ఎక్కడ జరిగిందో జిల్లా అధ్యక్షుడు విపిన్ యాదవ్ ప్రశ్నించారు. ఇది అంత పెద్ద ఉగ్రవాద దాడి. అమర్నాథ్ యాత్ర రాబోయే రోజుల్లో ప్రారంభమవుతుంది. బ్యాచ్ పహల్గామ్ నుండి బయలుదేరుతుంది. ఈ ప్రయాణం గురించి భయం యొక్క వాతావరణం సృష్టించబడుతోంది. ఈ విషయంలో, ప్రజలు మరియు దేశంలోని అన్ని పార్టీలు ప్రభుత్వంతో ఉన్నాయి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ దాడిని ఖండించారు మరియు ఉగ్రవాదాన్ని సొసైటీపై ఒక ప్రదేశంగా అభివర్ణించారు. బయలుదేరిన ఆత్మల శాంతి కోసం అధికారులు రెండు -నిమిషాల నిశ్శబ్దం ఉంచారు, ఈ ఉగ్రవాద సంఘటనకు వ్యతిరేకంగా దేశం నిరసనగా దేశం ఐక్యంగా ఉందని ప్రస్తుతం ఉన్న ప్రజలు చెప్పారు. పాకిస్తాన్ పై గట్టి చర్య ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తోంది

# టిడిపి కార్యాలయంలో సురేంద్ర నాయుడు కు ఘన నివాళులు




ఆలూరు : ఆలూరు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు సురేంద్ర నాయుడు కు ఘనంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఆలూరు టీడిపి ఇంచార్జీ వీరభద్ర గౌడ్ శుక్రవారం ఉదయం టిడిపి కార్యకర్త సురేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి విన్నతులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు మండల కన్వీనర్ అశోక్ యాదవ్, బెల్దోన కిష్టప్ప, గుమ్మనూరు నారాయణ, తిమ్మయ్య, రామ్నాథ్ యాదవ్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, సర్పంచులు టిడిపి కార్యకర్తలు,క్లస్టర్ ఇన్చార్జులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా ద్వారా దేవన కొండ మండలానికి సాగు నీరు అందించాలి .

## ఏపీ రైతు సంఘం దేవనకొండ మండల కమిటీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ .

## దేవనకొండ మండలానికి సాగునీరు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

## ఏపీ రైతు సంఘం దేవన మండల కార్య దర్శి కోటకొండ సి. సూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



దేవనకొండ :దేవనకొండ మండల పరిధిలోని గుడిమరాళ్ళ గ్రామం లో రైతు లతో సంత కాల సేకరణ ప్రారంభించారు. ఈ సంద్భంగా కోట కొండ సూరి మాట్లా డుతూ ఈ ప్రాంతం కరువు కు నిలయమైనది . పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంతానికి నిత్యం అన్యాయం జరుగుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలి అని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఆందోళనచేయడం జరిగిందిందని అయన తెలిపారు హంద్రీ నీవా కు గుండ్ల కొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ వరకు పొలాలకు సాగునీరు అందించాలి , అదేవిధంగా భానుకుంట చెరువు , గుడిమిరాళ్ల, నిమ్మల బండ, తుమ్మలచెరువు, బంటుపల్లి, అనుకుంట చెరువు, చెల్లెలు చెలిమిల, బండపల్లి చెరువు, కోటకొండ చిన్నోని చెరువు మాచాపురం చెరువు, హంద్రీనీవా ద్వారా నింపాలి దీనికి అవసరం అయిన నిధులు ఇచ్చి పూర్తి చేయాలని ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. సాగు నీరు ఈ ప్రాంతానికి రావాలంటే రాజకీయాలకు అతీతంగా రైతు లందరిని ఐక్యంచేసీ పోరాడాల్సిన అవసరం ఉన్నది అని తెలిపారు సంత కాల సేకరణ. ఉద్యమం ప్రారంభం మాత్రమే అని ఆయన తెలిపారు రాబోయే కాలంలో సాగునీరు సాధించుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పోరాట కార్యక్రమానికి ప్రజలందరూ రైతులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. గతంలో వైఎస్ఆర్పిపి ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని ఆయన అన్నారు ఈ కార్య క్రమం లో కృష్ణ, కౌలుట్ల రామాంజనేయులు, ప్రభాకరు, అనిల్ కుమార్,మరియు రైతులు పెద్దఎత్తునపాల్గోన్నారు.

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు అందుకున్న నరసింహులు



పత్తికొండ :- ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు ను పత్తికొండ డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు అందుకున్నాడు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డు కు నరసింహులు ను ప్రకటించారు. శుక్రవారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి భాస్కర్ అవార్డు ను నరసింహులు కి అందించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, రాష్ట్ర నాయకుడు పందికోన రామానాయుడు, కేడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ , మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, సర్పంచ్ కొమ్ముదీపిక, ఎంపీపీ నారాయణ దాసు, పలువురు వార్డు మెంబర్లు, అధికారులు, గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది, తదితరులు ఆయన కి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలి

### సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్యకు ఎమ్మెల్యే ఆదిమూలం వినతి



సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గానికి కేటాయించిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్యను పెంచాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నయ్యను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. గురువారం ఎమ్మెల్యే తిరుపతి లోని సాంఘిక సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకుని ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమది ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమని, అధిక సంఖ్యలో ఎస్సీ లు ఉన్నారని వివరించారు. ఈ క్రమంలో ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల సంఖ్య సత్యవేడు కు తక్కువగా ఉందని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తన నియోజవర్గంలోని ఎస్సీ జనాభాకు అనుగుణంగా రుణాల సంఖ్యను పెంచి ఎస్సీ లను ఆదుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తన విజ్ఞప్తికి సాంఘిక సంక్షేమ శాఖ ఈడీ చెన్నయ్య సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ విక్రమ్ తదితరులు ఉన్నారు.

## మలేరియా అంతం మనతోనే

## : వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి, సర్దార్ వలి .

### వజ్రకరూరులో ప్రపంచ మలేరియా దినోత్సవం ర్యాలీ.




: వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం పై అవగాహన ర్యాలీ వైద్య అధికారులు డాక్టర్ తేజస్వి డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మలేరియా జ్వరం ఆడ అనా ఫిలాస దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని అన్నారు. చలి జ్వరం తలనొప్పి ఒళ్ళు నొప్పులు తీవ్రంగా వణకడం కండరాల బలహీనత చాతిలో నొప్పిగా ఉండటం దగ్గు చెమటలు పట్టడం వాంతులు విరోచనాలు నీరసంగా ఉండటం ఆయాసం లాంటి లక్షణాల తో బాధపడతారని చిన్న పసి పిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఈ వ్యాధితో బాధపడతారని తెలిపారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఆధారపడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడు కొనట ద్వారా మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదుడువాపు బోదకాలు జికా వైరస్ తదితర వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు భ్రమరాంబ, సుకన్య, తిరుమల, పద్మ, జయమ్మ, లక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ లలితమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమృతాపురంలో హత్య




ఆలూరు : ఆలూరు నియోజకవర్గం ఆలహర్వి మండలం అమృతపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం వైయస్సార్సి పార్టీకి చెందిన కమ్మ చిన్న వెంకటేష్ చౌదరి నిగుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరి పరిశీలిస్తున్నారు.

## స్వార్థపూరిత మాటలు మానుకోవాలి శశికళ కృష్ణమోహన్ దంపతులకు హితబోధ జడ్పిటిసి లింగన్న.

ఆలూరు : ఆలూరు మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు హోలహర్వి మండల జడ్పిటిసి లింగన్న, మొలగవల్లి కురువ హనుమప్ప మాట్లాడుతూ నిన్న శశికళ,కృష్ణమోహన్ వీరు మాట్లాడిన మాటలను దుయ్యబట్టారు మా నాయకుడు రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప మాట్లాడిన మాటలను వక్రీకరించి మాట్లాడడం విడ్డూరమని మీస్థాయి తగ్గట్టు మీరు మాట్లాడాలని ఈ నియోజకవర్గంలో మీకు ఎలాంటి గుర్తింపు లేదని అసలు మీ పార్టీలోనే మిమ్మల్ని ఎవ్వరూ పట్టించు కోవడంలేదని మీ స్వార్థానికి అనుకూలంగా మీరు మాట్లాడుతున్నారని అసలు మీరు ఏమి మాట్లాడుతున్నారో కూడా తెలియని అయోమయ స్థితిలో మీరు ఉన్నారని మీ భర్త ఒక విధంగా మాట్లాడుతారు మీరు ఒక విధంగా మాట్లాడుతారు మీరు పెట్టిన మీడియా సమావేశంలో మీరు ఏం మాట్లాడుతున్నారో మీకే తెలియక తికమక అవుతున్నారని మీ వల్ల పార్టీకే నష్టం కలుగుతుందని మీ వైయస్సార్ పార్టీ నాయకులే గుసగుసలాడుతున్నారని బోగట్ట



అందుకేనేమో మీరు పెట్టిన మీడియా సమావేశానికి పార్టీ తరపున నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఎవ్వరు రాలేదు మీరు ఇలాగే కొనసాగితే మీ స్వార్త పూరితమైన ప్రవర్తనలో మార్పు రాకపోతే మీ పరిస్థితి ఇంకా దిగజారి పోతుందని తెలిపారు. ఎలక్షన్లకు ముందు కురువ గర్జన పెట్టి ఆ గర్జనకు జిల్లా స్థాయిలో ఎవరు తోచిన విధంగా వారు ధన రూపకంగా, వాహన రూపకంగా, సరుకులు రూపకంగా సహాయ సహకారాలు అందించారని అందరూ చందాలు వేసుకుని అందరి సహకారం వల్లే ఆ సభ అంత సక్సెస్ అయిందని ఆ సభలో మీరు ఏమి మాట్లాడారో తెలుసా.. కర్నూలు జిల్లాలో మన కులస్తులను గుర్తించిన ఏ పార్టీ అయినా సరే ఎమ్మెల్యే గాని ఎంపీ టికెట్ గాని ఇస్తే మనమందరం కలిసి ఆ పార్టీకి మద్దతు తెలిపి మన కులా నాయకునికి ఇచ్చిన ఎంపీ ఎమ్మెల్యే సీట్లను గెలిపించుకోవాలని ఆ నిండు సభలో అందరూ మాట్లాడడం జరిగింది మరి మీరు మాట్లాడిన మాటనే మీరు నిలబెట్టుకోలేక మీరే మీ స్వార్థం కొరకు వైయస్సార్ పార్టీలోకి వెళ్లి మాకు నీతులు చెబుతారా అని తెలిపారు అదేవిధంగా మీరు ప్రెస్ మీట్ లో ఒక మాట మాట్లాడారు కర్ణాటక వాళ్ళు మంచివారు సౌమ్యులు కావున మేము డిప్యూటీ మేయర్ అయ్యామని తెలిపారు అయితే మీ దృష్టిలో ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఆంధ్ర వాళ్ళు చెడ్డ వాళ్లని అర్థమా.. కురుబ కురుమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దేవేంద్రప్ప పార్టీలో మచ్చలేని నాయకుడు కావున మా ఆది నాయకుడు నారా చంద్రబాబునాయుడు గుర్తించి ఆయనకు చైర్మన్ పదవి ఇచ్చారని మీలాగా స్వార్థపూరిత రాజకీయాలు చేయరని తెలిపారు ఈ కార్యక్రమంలో రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే కేజీ బంగారం ఇప్పిస్తానంటూ టోకరా .

కర్నూలు టూ టౌన్ లో బాధితులు ఫిర్యాదు .

నిందితుడు అరెస్టు, 45.91 లక్షలు రికవరీ .

సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి,

ముద్దాయిని గుర్తించిన పోలీసులు.





కర్నూలు క్రైమ్ : ఎవరైనా తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తానంటే నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. తక్కువ ధరకే కేజీ బంగారాన్ని ఇప్పించి అధిక లాభానికి అదే బంగారాన్ని అమ్మి సొమ్ము చేయిస్తానని నమ్మించి డబ్బుతో పరారైన నిందితున్ని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు అరెస్టు చేశామని కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కర్నూల్ డిఎస్పి డిఎస్పీ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, విజయనగర్ కాలనీకి చెందిన రంగు నాగేష్ అలియాస్ నాగిరెడ్డి అనే వ్యక్తి హైదరాబాద్ లోని సనత్ నగర్ లో నివాసం ఉంటున్న సంతోషమ్మను కలిసి తనకు రూ.60 లక్షలు ఇస్తే కేజీ బంగారాన్ని కొనిపెట్టి, అదే బంగారాన్ని రూ.30 లక్షల లాభంతో రూ.90 లక్షలకు అమ్మి పెడతానని హామీ ఇచ్చాడన్నారు. అతని మాటలు నమ్మిన సంతోషమ్మ ఆశ పడి కొద్ది రోజుల క్రితం తన భర్త సొంత ఇంటిని అమ్మగా వచ్చిన రూ. 48.50 లక్షలను ఏప్రిల్ 19 వ తేదిన నిందితునికి ఇచ్చేందుకు సిద్ధమయ్యింది. ఒప్పందం ప్రకారం నిందితుడు నగేష్ తాను తెచ్చుకున్న అద్దె కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి కర్నూలు వచ్చారు. సంతోషమ్మ దంపతులను ఎక్కించుకొని కర్నూలు నగరంలోని సాయిబాబా ఆలయం వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ వారిని అక్కడ వేచి ఉండమని చెప్పి వారు తెచ్చిన రూ.48.50 లక్షల డబ్బుతో కూడిన బ్యాగుతో కారులో పరారయ్యాడు. అసలు విషయం తెలుసుకున్న బాధితురాలు సంతోషమ్మ తన భర్తతో కలిసి ఏప్రిల్ 21 వ తేదీ ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు కర్నూలు రెండవ పట్టణం పోలీస్ స్టేషన్లో కింద నమోదు చేశారు. ఈ మేరకు సీఐ జీవి నాగరాజారావు కేసు నమోదు చేసుకుని తన సిబ్బంది రవి , మహేంద్ర తో కలిసి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానము ఉపయోగించి, ముద్దాయి ని హైదరాబాదు సిటిలో అదుపులోకి తీసుకున్నారు. అతని నుండి రూ.45.91 లక్షలు రికవరీ చేశామని తెలిపారు. ఎవరైనా తక్కువ ధరకు బంగారాన్ని ఇప్పిస్తామని చెప్పినా, ఇతర కారణాల వల్ల అధిక లాభం చేకూరుస్తామని చెప్పినా నమ్మి మోసపోవద్దని ఎవరైనా అనుమానితులు ఉంటే దయచేసి పోలీసు వారికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజారావు, కర్నూలు టు టౌన్ ఎస్సై మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు, కానిస్టేబుళ్ళు రవి కుమార్, మహేంద్ర, రంగముని , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ ను ఉగ్రవాద దేశంగా ప్రకటించి ఆంక్షలు విధించాలి....

### – విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య.......



కర్నూలు : విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన కాశ్మీర్ లో ఉగ్రమూకల చేతిలో దారుణంగా హత్య గావింపబడిన హిందూ బంధువులకు అశ్రు నివాళి అందించే శ్రద్ధాంజలి శిబిరంలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమిశెట్టి వెంకట్రామయ్య ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ... కాశ్మీర్ లోని పేహల్గావ్ లో పాకిస్తాన్ ఉగ్రమూకలు ఏతప్పూ చేయని అమాయక హిందూబంధువులను, నూతనంగా వివాహం చేసుకుని అందమైన తమ వైవాహిక జీవనాన్ని ఆనందంగా గడపాలని వచ్చిన ఆ రెండు జంట,కాళ్ళ పారాణి ఆరకముందే...ఆ అమ్మాయిల భర్తలను వారి కళ్ళెదుటే తలలో బుల్లెట్లు దింపి కాల్చిచంపిన ఆ ముష్కర ఉగ్రవాదులు ఏమి ఆశిస్తున్నారు, హిందువులే వారి లక్ష్యం...భారతదేశంలో మెజారిటీ గా ఉన్న హిందువులను భయభ్రాంతులకు గురి చేసి దేశం వదిలి పారిపోయే లా చేయాలన్నదే వారి లక్ష్యం.దీనికోసం సిగ్గు ఎగ్గూ లేని ఓటుబ్యాంకు రాజకీయాలు చేసే కుహనా లౌకికవాదులు, మేధావులు ఇతోధికంగా వారికి సహాయం చేస్తున్నారు. ఇది ఇలాగే జరిగితే ఒకప్పుడు హిందువు ఉండేవాడు అనే రోజులు రావడానికి ఆశ్చర్య పడక్కరలేదు. కుల,భాష,వర్ణం,వర్గాలకు అతీతంగా ఇప్పటికైనా స్పందించు,ఉగ్రవాదానికీ లేక ఉగ్రవాదికి వ్యతిరేకంగా, మన తీవ్రమైన స్వరాన్ని ....వినిపించాలని పిలుపునిచ్చారు. విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు టి.సీ.మద్దిలేటి మాట్లాడుతూ... హిందువులలోని అనైక్యత వల్ల రాబోయే రోజుల్లో ఎప్పటికైనా " ఒక మతం(ధర్మం) ఉన్నది ఎప్పుడూ తీవ్రవాదులు ఏమి చేసినా భరిస్తూ నిస్తేజంగా నోరుమూసుకుని పడిఉంటారని,వీళ్ళు ఎప్పటికీ సంఘటితం(కలవలేరన్న) భావన కలిగితే ఏదైనా సంఘటన జరిగితే 2 రోజులు మాట్లాడుకుని మర్చిపోతారు అని తెలిసిన రోజున ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను వెంటాడటం మొదలెడతారు..ఇప్పటికైనా కళ్ళుతెరవండి....అందరూ నావాళ్ళు,అంతా మంచే జరుగుతుందని భావించే నిన్ను,నీ కుటుంబాన్ని, నిర్దాక్షిణ్యంగా ...మతం కోసం మారణ కాండను జరిపే గుంట నక్కలు కాచుకుని ఉన్నాయి తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఇంకా విచ్చేసిన ఆర్.యస్.యస్.నాయకులు, కుల సంఘాల కార్యకర్తలు,లితాపీఠం వ్యవస్థాపకులు సుబ్బి స్వామి( మేడా సుబ్రహ్మణ్యం),విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భాను ప్రకాష్,విశేష సంపర్క కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, తదితరులు మాట్లాడుతూ.... పహల్గావ్ లోని బైసారం కొండల లోయ ప్రాంతంలోని మైదానంలో " మినీ స్విజర్లాండ్ " గా పిలిచే ఆ ప్రదేశంలో ప్రశాంతంగా అమాయక ప్రజలు ప్రకృతిని ఆస్వాదిస్తున్న వేళ హఠాత్తుగా సైనిక దుస్తుల్లో వచ్చిన 6 ఉగ్రమూకలు మంది నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నారు, మరో 20 మంది గాయపడడానికి కారకులైనారు. మతం పేరుతో కాశ్మీర్లో పాకిస్తాన్ చేస్తున్న ఉగ్ర మారణ హోమాన్ని ఇకనైనా ఆపకపోతే ఆ దేశంపై యుద్ధం ప్రకటించాల్సి వస్తుందని హెచ్చరించారు. అభం శుభం తెలియని సామాన్య హిందూ ఆడవాళ్లు,మగవాళ్ళు వారి మతాన్ని అడిగి మరి చంపిన పద్ధతిని చూస్తే మతం కోసం మారణ హోమం చేస్తున్న ఉగ్రమూకల పిరికిపంద చర్యలు చాలా తీవ్రంగా ఉండాలని పిలుపునిచ్చారు.... ఈ కార్యక్రమంలో సందడి మహేష్ రాష్ట్ర కోశాధికారి, అనంత విశ్వప్రసాద్ రాష్ట్ర ధర్మ ప్రచార ప్రముఖ, ఈ పూరి నాగరాజు విశ్వ హిందూ పరిషత్ కర్నూలు జిల్లా కార్యదర్శి, గూడూరు గిరిబాబు జిల్లా సహకార దర్శి, గోవిందరాజులు జిల్లా ఉపాధ్యక్షులు, జంపాల నవీన్ కుమార్ జిల్లా సామాజిక ప్రముఖ,శివకోటి చంద్రశేఖర్ జిల్లా మందిర ప్రముఖ, గోరంట్ల రమణ విభాగ్ సమరసత ప్రముఖ, బాబురావు, ఉపేంద్ర నాయక్, అనిల్ సింగ్, ముత్యాల ఈశ్వర్, బీసన్న, జయప్రకాశ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని ఖండిద్దాం అమరులకు శ్రద్ధాంజలి ఘటిద్దాం అను నినాదంతో నంద్యాలలో ఎన్ఎండి ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

నంద్యాల : జమ్మూ కాశ్మీర్‌లోని పహాల్గామ్ వద్ద జరిగిన అమానుష ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు నివాళులు అర్పించేందుకు నంద్యాలలో ఎన్ఎండి



ఫిరోజ్ యువసేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించబడింది. స్థానిక తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయం నుండి శ్రీనివాస్ సెంటర్ మీదుగా గాంధీచౌక్ వరకు ఈ భారీ నిరసన ర్యాలీ జరిగింది. నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి




ఎన్ఎండి ఫిరోజ్ గారి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, డాక్టర్లు, అడ్వకేట్లు,




వ్యాపారవేత్తలు, నంద్యాల జిల్లా ఇమాముల సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు, పౌరసమాజం సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఖఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈ దాడిలో 30 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, మరెంతోమంది గాయపడటం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ దాడి దేశంపై జరిగిన దాడిగా చూస్తున్నామని భారతీయుల మనోధైర్యాన్ని శత్రు బుల్లెట్లు ఎప్పటికీ ఆపలేవన్నారు. ఉగ్రవాదాన్ని తక్షణమే తుడిచిపెట్టేలా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. అదే విధంగా నంద్యాలలో ఒక్క పిలుపుతో నంద్యాలలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు డాక్టర్లు, అడ్వొకెట్లు, వ్యాపారస్తులు, నంద్యాల ప్రజలు అన్ని వర్గాల వారు ఐకమత్యంగా పాల్గొని తమ దేశభక్తిని చాటారని ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గారు ప్రశంసించారు.

## ఉదయాన్నే ఇది తాగితే మధుమేహం పరార్..



యాపిల్ సైడర్ వెనిగర్‌లో లభించే వివిధ రకాల పోషకాలు దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి కలిగిస్తాయి. ప్రతి రోజు రాత్రి పడుకునే ముందు యాపిల్ సైడర్ వెనిగర్ తాగితే, రక్తంలోని చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయి. అలాగే ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచానికి కీలక పాత్ర పోషిస్తుంది. ఈ యాపిల్ సైడర్ వెనిగర్ గోరువెచ్చని నీటిని తాగితే, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. యాపిల్ సైడర్ వెనిగర్ మొత్తం కొలెస్ట్రాల్, %ాణూ% అంటే చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను గణనీయంగా తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయన్ని నిరూపణ కాలేదు. కొన్ని అధ్యయనాలు గ్యాస్ట్రిక్‌ని తగ్గించడం, కొవ్వుని తగ్గించడం, గ్లూకోజ్ పెరిగిన కారణంగా అనేక లాభాలను తీసుకొస్తాయని చెబుతుంది. ఈ కారకాలు పరోక్షంగా బరువు తగ్గడాన్ని ప్రభావితం చేస్తాయి. ఆపిల్ సైడర్ వెనిగర్( ఆపిల్ జ్యూస్ ఈస్ట్‌తో కలిపి పులియబెట్టి తయారు చేస్తారు. బరువు తగ్గడం నుంచి చర్మం, జుట్టు సంరక్షణ దాకా ఆపిల్ సైడర్ వెనిగర్ ఎన్నో రకాల ప్రయోజనాలున్నాయి. విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. పచ్చళ్లు, మెరినేడ్స్ లాంటి వాటిల్లో కూడా విరివిగా వాడతారు. యాపిల్ సైడర్ వెనిగర్ వల్ల కొన్ని ప్రయోజనాలున్నప్పటికీ.. దీనివల్ల కొందరిలో సైడ్ ఎఫెక్ట్స్ కూడా కలుగుతాయి. తరచూ యాపిల్ సైడర్ వెనిగర్ ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో పొటాషియం స్థాయులు తగ్గుతాయి. అలసట, మూత్రపిండాల సమస్యలు, అధిక రక్తపోటు వంటి సమస్యలు వస్తాయట. యాపిల్ సైడర్ వెనిగర్ ఆమ్ల స్వభావాన్ని కలిగి ఉంటుంది. ఇది కడుపులో యాసిడ్ స్థాయులను పెంచుతుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియాను పెరిగేలా చేస్తాయి. ఇది క్రమంగా దంత క్షయానికి దారితీస్తుంది. యాపిల్ సైడర్ వెనిగర్ చర్మాన్ని మరింత సున్నితంగా చేస్తుంది. దీనివల్ల చర్మం సెన్సిటివ్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఉగ్రదాడులను ముక్తకంఠంతో ఖండించాలి అని రెండవ రోజు నిరసన దీక్ష

**శ్రీకాకుళం జిల్లా నాయకుల హరి శ్రీకాంత్**

**శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు**




ఆమదాలవలస నియోజకవర్గం పెహల్గాం ఉగ్రదాడులను మనమంతా సామాజిక బాధ్యతతో ముక్తకంఠంతో ఖండించాలని జిల్లా నాయకులు హరి శ్రీకాంత్ మరియు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కోరుకొండ మల్లేశ్వరరావు శుక్రవారం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. జమ్ము కాశ్మీర్ లోని బైసారన్ దగ్గర పర్యాటకులపై ఉగ్రవాదులు తెగబడి 28 మందిని కాల్చివేయడాన్ని జనసేన నాయకులు ఖండిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హరీష్ శ్రీకాంతు మరియు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ శాంతియుతంగా ఉండే భారత్ లో ఉగ్రవాదుల చర్యతో అశాంతి నెలకొందని, ప్రధాని నరేంద్ర మోడీ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ఎంతటివారినైనా ఊపేక్షించేది లేదని, దోషులను శిక్షిస్తామని చెప్పటం కొంత ఊరట కలిగించినా పోయిన ప్రాణాలను తేలేమని, కన్నీటి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి..

**శేరిలింగంపల్లి సీనియర్ నేత గుర్ల తిరుమలేష్.**



శేరిలింగంపల్లి: ఈ నెల వరంగల్ జిల్లా కేంద్రం గా బి ఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయవలసింది గా శేరిలింగంపల్లి నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత గుర్ల తిరుమలేష్ విజ్ఞప్తి చేశారు. 2001లో ప్రారంభమైన ఉద్యమ పార్టీ పద్నాలుగేళ్ల పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వేలాది మంది ఉద్యమ కారులకు దిశా నిర్దేశం చేసిన తెలంగాణ బాపు కేసీఆర్ వ్యూహ చతురత, రాజకీయ ఎత్తుగడలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ సాకారం చేసిన సవ్యసాచి కేసీఆర్ చరిత్ర ను ఎవ్వరు ప్రజల హృదయాలలో నుండి చెరిపి వేయాలని చూసిన చెరగని చరిత్ర అని ఆయన తెలిపారు. అలాగే తొమ్మిదిన్నర ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన ప్రజారంజకమైన పాలనను అందించిన ఘనత కూడా కేసీఆర్ ది అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు కేసీఆర్ కు ఉన్న చిత్త శుద్ధి కాంగ్రెస్ పార్టీ కి లేదని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటల తో అమలు కానీ ఆరు గ్యారంటీ పథకాల ఆశ చూపి అధికారం లోకి వచ్చి నేడు ప్రజల దృష్టిలో పలుచన అయ్యిందని ఎద్దేవా చేశారు. పల్లెనుండి విశ్వనగరం కూడా కేసీఆర్ పాలనే కావాలని అంటున్న అశేష మైన ప్రజల మాట అక్షర సత్యం అని ఆయన తెలిపారు. ఈ సభ సక్సెస్ తో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో ఎంత వ్యతిరేకత ఉందో తేట తెల్లం అవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కి బి ఆర్ఎస్ పార్టీ పాలనే కావాలని కేసీఆర్ సారు మళ్లీ రావాలని ప్రజల ఆకాంక్ష నెరవేరే రోజులు దగ్గర లో ఉన్నవి అని దానికి అనుగుణంగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఈ రజతోత్సవ సభ సక్సెస్ కొరకు కృషి చేయాలని పత్రికాముఖంగా తెలియజేశారు.

# పహల్గాము ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర నిరసన



శేరిలింగంపల్లి: కాశ్మీర్ లో టూరిస్ట్ యాత్రికుల పై జరిగిన ఉగ్ర వాద దాడి దుశ్చర్యల పట్ల. శేరిలింగంపల్లి నియోజక వర్గం చందా నగర్ లో పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన మౌన ప్రదర్శనలో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు పాల్గొన్నారు .ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరుల మృతి పట్ల వారికి అంజలి ఘటిస్తూ నిరసన కార్యక్రమం ను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , ఎం.బి.సి కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ , సీనియర్ నేతలు మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం , మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులు ఘనంగా పాల్గొన్నారు.

# ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఉగ్ర దాడుల పట్ల నిరసన...




మియాపూర్: : పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్లిం సోదరులందరూ నిరసన వ్యక్తం చేశారు. వేలాది సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నినాదాలతో హోరెత్తించారు. భారతీయులపై దాడి చేసిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జమ్మూ కశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజు నమాజ్ అనంతరం మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ షరీఫ్ మియాపూర్ లో సుచ్చా మేరే కో భారీ సంఖ్య లో ర్యాలీగా పాదయాత్ర. నిర్వహించారు. హిందూ ముస్లిమ్ భాయ్ బాయి అంటూ నినాధాలు చేశారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న వారందరికీ ఇలియాస్ షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్తకోట హరీష్ మెమోరియల్ టోర్నెమెంట్

**మాన్ అఫ్ ది మ్యాచ్ మాన్ అఫ్ ది సిరీస్**

**ఆర్గనైజషన్:9441936110, 8186913020**

**మే ఒకటవ తేదీ నుండి టోర్నెమెంట్**



ఆమదాలవలస నియోజకవర్గం : ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం తోటవాడ గ్రామంలో కొత్తకోట హరీష్ మెమోరియల్ టోర్నెమెంట్ ని వినియోగించుకోవాలని జనసేన మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర అన్నారు. ఫస్ట్ ప్రైజ్ 10000/-, సెకండ్ ప్రైజ్ 5000/-, ప్రైజ్ మనీ ఉంటుందని అన్నారు. అలాగే అంపైర్ నిర్ణయం తుది నిర్ణయం అని అలాగే ఎల్.బి.డబ్ల్యు మినహా అన్నినియమాలు పాటించబడునుఅని అన్నారు. అలాగేప్రతి మ్యాచ్ కు 10 ఓవర్లు ఉంటాయి.3 ఓవర్లు పవర్ ప్లే అలాగే త్రో బౌలింగ్ నాట్అలౌడ్ అలాగేఒక జట్టు లో ఆడిన వారు వేరే జట్టు లో ఆడరాదు అని మ్యాచ్ లో ఏ కీడాకారుడికి ఏదైనా ప్రమాదం జరిగిన యెడలమేనేజ్మెంట్ భాధ్యత వహించదు అని అన్నారు.

# కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో ముందడుగు

**నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే**

**స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆమదాలవలస నియోజకవర్గం: ఆమదాలవలస మండలంలో తాళ్లవలసలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో 41 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ లైబ్రరీ నూతన భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రారంభించారు. అలాగే 255 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు కు శంకుస్థాపన చేశారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని కోట్ల రూపాయలు అయినా విద్యలను కోసం ఖర్చు చేపడతామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈఓ మరియు ఎంఈఓ,కూటమి నాయకులు, మున్సిపల్ మాజీ చైర్మన్ తమ్మినేని గీత విద్యాసాగర్, మండల జడ్పిటిసి బెండి గోవింద్ రావు, కస్తూరిబా ప్రిన్సిపాల్,





సిబ్బంది, గోవింద్ రావు,అన్నెపు భాస్కర రావు ఎంపీపీ,ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సంపద రావు మురళీధర్,తమ్మినేని విద్యాసాగర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల. ఢిల్లేశ్వరరావు,కాంట్రాక్టర్ పేడాడ వెంకట సూర్య ప్రకాష్ మరియు పప్పల కృష్ణ, పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .

: శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల రూపాయల అంచనా వ్యయంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా రేపు అనగా 26-04-2025 శనివారం రోజున సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పిఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ , సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .

**శంకుస్థాపన కార్యక్రమం వివరాలు:**

1). ఉదయం 09:30 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని గాంధీ విగ్రహం వీధిలో రూ. 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టేబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. 2). ఉదయం 09:45 గంటలకు పాపిరెడ్డి నగర్ లోని సబ్ స్టేషన్ రోడ్డు వద్ద రూ.



1 కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. 3). ఉదయం 10:00 గంటలకు రాజీవ్ గృహకల్పలో రూ. 51 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన. 4). ఉదయం 10:15 గంటలకు మస్జీద్ బండలో రూ. 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన. కావున శేరిలింగంపల్లి డివిజన్ లోని సీనియర్ నాయకులు, వార్డ్ మెంబర్లు, బస్తీ కమిటీ మెంబర్స్, బూత్ కమిటీ మెంబర్స్, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ అనుబంధ సంఘ ప్రతినిధులు, శ్రేయోభిలాషులు తదితరులు సకాలంలో విచ్చేసి సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమములను విజయవంతం చేయగలరని మనవి.

# భారాస అధినేత కేసీఆర్ సైకత శిల్పంను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

**ఛలో వరంగల్ సభ విజయవంతం**

**కోసం పూరీ తీరాన సైకత శిల్పం**

**25 ఏళ్ల సంబరంకు ప్రతి ఒక్కరూ**

**తరలి రావాలని రవీందర్ యాదవ్ ఏర్పాటు**

**సైకత శిల్పం వీడియోను తన నివాసంలో**

**విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత**

**కేసీఆర్ చిత్రం బాగుందని రవీందర్ యాదవ్ కు కితాబు**

**శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున**

**తరలిరావాలని ఎమ్మెల్సీ కవిత సూచన**

**సైకత శిల్పంకు సంబంధించి వివరాలు ఆరా**

**రవీందర్ యాదవ్ కృషిని కొనియాడిన ఎమ్మెల్సీ కవిత**

: శేరిలింగంపల్లి భారాస నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ




పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్ తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను



అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్ కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలి వస్తామని రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

# ప్రజా ఉద్యమాలలో నేలకొరిగిన అమరవీరులఆశయాలను కొనసాగిస్తూ

**ప్రజా వ్యతిరేక పాలనకు బుద్ధి చెప్పాలి....**

**యం సి పి ఐ (యు)డివిజన్ కార్యదర్శి**

**ఇస్లావత్ దశరథ్ నాయక్**

తెలుగు జ్యోతి న్యూస్ ఏప్రిల్ 25 : శేరిలింగంపల్లి: మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో యం సి పి ఐ (యు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏప్రిల్ 24నుండి 30 వరకు అమరవీరుల -అమర జీవుల సంస్మరణ వారోత్సవాలను జరపాలనే నిర్ణయంలో భాగంగానే ఈరోజు నడిగడ్డ తండాలో పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు దేవనూరి నరసింహ అధ్యక్షతన అమరవీరులకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా యం సి పి ఐ (యు )మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ , తాడిత పీడిత ప్రజల కోసం ,మనిషిని మనిషి దోపిడి చేసే వ్యవస్థ మార్పు కోసం , దొరల దోపిడి దారులకు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో అమరులైన వీరులను స్మరిస్తూ ఇండ్లు లేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కావాలని ఉప్పెనల ఉధృతమైన ప్రజా పోరాటాలను చూసిన నాటి పాలకవర్గ పార్టీ అయినా కాంగ్రెస్ అండదండలతో భూస్వాములు , ప్రజా కంఠకులు , పీడిత ప్రజా ఉద్యమాలపై కక్ష కట్టి సాగించిన మారణ హోమంలో ఆణిముత్యం లాంటి విప్లవ ముద్దుబిడ్డలు నేలకొరిగారని గుర్తు చేశారు .కష్టజీవుల రాజస్థాపన కోసం రాజీలేని పోరాటాలు నిర్మించి , ఈ దోపిడి రాజ్యం సృష్టించిన అనేక




నిర్బంధాలను , దాడులను , పోలీస్ చిత్రహింసలను ఎదుర్కొని సుదీర్ఘ పోరాటాలలో ప్రయాణిస్తూ అనారోగ్యాలతో మరణించిన కామ్రేడ్స్ అందరిని స్మరిస్తూ వారు చూపిన బాటలో వాటి నిర్మాణాన్ని బలోపతం చేయడానికి అమరవీరుల త్యాగాలు ముందు తీసుకెళ్లడానికి ఎర్ర జెండాను అంకితమై పనిచేసిన అమరవీరుల ఆశయాల చాలా గొప్పవి పేద ప్రజలకు వైద్యం విద్య ఉచితంగా అందించే వరకు ఈ పాలకవర్గ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలను సమీకరించి ఉద్యమాలు నిర్మించి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, కార్యవర్గ సభ్యులు కర్ర దానయ్య, కమిటీ సభ్యులు దేవనూరి లక్ష్మి, డివిజన్ నాయకులు ఎస్ కే గౌసియా బేగం, స్థానిక పార్టీ సభ్యులు, ఖైరునిషా బేగం, జేబునిస బేగం, ముఖేశ్వరి మనీషా, సంధ్య పాల్గొన్నారు .

# ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన మౌన ప్రదర్శనలో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్..




శేరిలింగంపల్లి: చందానగర్లో నిర్వహించిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన మౌన ప్రదర్శనలో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు పాల్గొన్నారు . ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరుల త్యాగానికి గౌరవంగా ఈ నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ , సీనియర్ నేతలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులు ఘనంగా పాల్గొన్నారు.

# మాజీ స్పీకర్ ను దుస్సాల్వతో సత్కరించిన కోట గోవిందరావు

**శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి కోట గోవింద రావు**



ఆమదాలవలస నియోజకవర్గం: ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ ను శ్రీకాకుళం జిల్లా పార్లమెంటు సమన్వయ కర్తగా అలాగే ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్వైజరీ కమిటీ సభ్యులు గా నియమితులైన సందర్భంగా, వారిని అభినందించి దుస్సాల్వతో సత్కరించిన శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోట గోవింద రావు, మరియు రామచంద్రాపురం సర్పంచ్ ప్రతినిధి చల్ల సింహాచలం, జొన్నవలస సర్పంచ్ ప్రతినిధి గొంటి క్రృష్ణ,తోటాడ సర్పంచ్ ప్రతినిధి బెండి జయరాం, మరియు వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు

# జమ్ము కాశ్మీర్ పహల్గాములోజరిగిన టెర్రరిస్టుల అక్కృత్యాల పట్ల నిరసన కొవ్వొత్తుల ప్రదర్శన..



శేరిలింగంపల్లి: జమ్ము కాశ్మీర్ పహల్గాములోజరిగిన టెర్రరిస్టుల అకృత్యాల పట్ల మాదాపూర్ డివిజన్ జీ. హెచ్. ఎం. సి వార్డు ఆఫీసు వద్ద పారిశుద్ధ్య కార్మికుల సూపర్ వైజర్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి కొవ్వొత్తులు వెలిగించి మరణించిన వారి కి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ పారిశుధ్య కార్మికులు వివిధ కాలనీల కి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ...

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి



సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా 55 మంది లబ్ధిదారులకు ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా మంజూరైన 24,16,000/- ఇరవై నాలుగు లక్షల పదహారు వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్లు శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబాలకి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేయడం జరిగింది.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి

## అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,: రోడ్డు భద్రతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా రోడ్డు భద్రతా సమావేశాన్ని, ఎన్సిఓఆర్డీ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా కోసం తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలోని బ్లాక్ స్పాట్లలో పోలీస్ శాఖ కోరుకున్న విధంగా ప్రమాదాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు జాగ్రత్తగా అమర్చాలన్నారు. ఆయా చోట్ల సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు భద్రత కింద ఆటోలు, వాహనాలు ఓవర్ లోడింగ్ తో వెళ్లకుండా అవగాహన కల్పించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. అన్ని బస్టాండ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు త్రాగునీరు అందించాలని ఆర్టీసీ ఆర్ఎంను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతి గ్రామంలోనూ పట్టణ ప్రాంతాలలో ప్రతి వార్డులలో చలివేంద్రియాలను ఏర్పాటు చేయాలన్నారు. వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్తలు వహిస్తూ వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలనీ డీఈఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై అవసరమైన అవగాహన కల్పించడం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్.అండ్ బి ఎస్ఈ రాజగోపాల్, డిటిసి వీర్రాజు, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డీఎస్పీలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడలో అనధికార విదేశీ మద్యం నిల్వలు ఒకరు అరెస్ట్



విజయవాడ, : విశ్వసనీయ సమాచారం ఆధారంగా, మల్టీ జోన్- మంగళగిరికి చెందిన ఎన్ఫోర్స్‌మెంట్ సూపరింటెండ్ సి. మధు బాబు ఆధ్వర్యంలో, విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ, సిబ్బంది సహకారంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో అనేక రాష్ట్రాలు, విదేశీ బ్రాండ్లతో కూడిన స్కాచ్ మద్యం నిల్వలు వెలుగులోకి వచ్చాయు.ఈ దాడిలో 123 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఇవి 30 మిల్లీలీటర్ల నుండి 2 లీటర్ల వరకు వివిధ పరిమాణాలలో ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న మద్యం బ్రాండ్లు గోవా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు మలేసియా, సింగపూర్ వంటి విదేశాల నుండీ తీసుకువచ్చినవిగా గుర్తించారు. ఈ మద్యం నిల్వను విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నున్న రోడ్‌లోని తోటవారి వీధిలోని శ్రీ కృష్ణ రెసిడెన్సీలో ఉన్న ఓ గృహంలో గుర్తించారు. చట్టపరమైన నోటీసు జారీ చేసి ఇంట్లో సోదా నిర్వహించి ఒక మహిళను అరెస్ట్ చేశారు.ప్రాథమిక విచారణలో, ఆమె అనేక ప్రాంతాలు సందర్శించినప్పుడు ఈ మద్యం కొనుగోలు చేసి ఇంట్లో నిల్వ చేసిందని అంగీకరించింది. ఆమె ఒక వివాహాలు, ఇతర ప్రైవేట్ ఈవెంట్లకు ఈవెంట్ మేనేజర్‌గా పని చేస్తూ, అలాంటి సందర్భాల్లో విజయవాడలోని ఎలైట్ వర్గాలకు మద్యం సరఫరా చేస్తుందని వెల్లడించింది. ఎక్సైజ్, జిఏడి ( రాజకీయం) శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు, ఎక్సైజ్ కమిషనర్ నిషాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో నిర్వహించబడింది. ఈ కేసు విజయవాడ వెస్ట్ ఎక్సైజ్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ ద్వారా మల్టీ జోన్-, ఎస్.టి.ఎఫ్., మంగళగిరి మార్గదర్శకత్వంలో నమోదు చేయబడింది. మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

# పిఠాపురంలో వంద పడకల ఆసుపత్రికి భూమిపూజ

# 9 నెలల్లోనే రూ.100 కోట్ల పనులు

## పిఠాపురం నియోజకవర్గంలో ఉపముఖ్యమంత్రి పవన్ పర్యటన

## పిఠాపురంలో 9 నెలల్లో వంద కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టామన్న పవన్



అమరావతి : కూటమి ప్రభుత్వంలో నేతలందరం కలిసే పనిచేస్తున్నామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోనప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేస్తున్నామని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరూ పాల్పడినా పార్టీలతో సంబంధం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలిచ్చామన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. పిఠాపురంలో వంద పడకల ఆసుపత్రికి ఆయన భూమిపూజ చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు, మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఉప్పాడలో తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపానికి శంకుస్థాపన చేశారు. చేబ్రోలులో రామాలయానికి భూమి పూజ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే పిఠాపురం నియోజకవర్గంలో వంద కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీ పడే సమస్య లేదని పవన్ స్పష్టం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎవరూ తప్పు చేసినా వదలబోమన్నారు. "కూటమి ప్రభుత్వం పిఠాపురంలో 9 నెలల్లోనే దాదాపు రూ.100 కోట్ల పైగా అభివృద్ధి పనులు స్టార్ట్ చేశాం. 30 పడకల ఆసుపత్రిని 100 బెడ్?ల హాస్పిటల్?గా మార్చాలని అందరూ కోరడంతో 34 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం మాట ఇస్తే ఎలా అయినా నెరవేరుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలను ముందుకు తీసుకుని వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో అందరం కలిసి పనిచేస్తున్నాం. శాంతిభద్రతల విషయంలో రాజీపడం. క్రిమినల్ యాక్టివిటీస్ చేస్తే వారిని మేము వెనకేసుకునిరామనే విషయం మీకు కూడా తెలుసు. అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. పార్టీలకు సంబంధం లేకుండా వారిపై చర్యలు తీసుకోవాలని చెప్పాము. ఇంకా ఏమైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే కచ్చితంగా పరిష్కరిస్తారు. మేమంతా ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలుకు పనిచేస్తున్నాం.

# ఎంఎల్ఎస్ పాయింట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## డీలర్లకు బఫర్ అంటూ కోతలు పెట్టొద్దు

## డీలర్లకు కచ్చితమైన తూకంతో పూర్తి కోటా బియ్యం ఇవ్వాలని ఆదేశం

## చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## రెవెన్యూ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని ఆదేశం





రాప్తాడు : చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని పౌరసరఫరాల శాఖ స్టేజ్-2, ఎంఎల్ఎస్ పాయింట్ (బియ్యం గోదాం)ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆమె గోదాం వద్దకు వెళ్లి బియ్యం స్టాక్ వివరాలను తెలుసుకున్నారు. గత నెలలో డీలర్లకు ఎంత బియ్యం సరఫరా చేశారన్నది రికార్డులు చూశారు. అలాగే బియ్యం బస్తాల తూకాల్ని కూడా పరిశీలించారు. డీలర్లకు ప్రతి నెల బఫర్ అంటూ కోతలు విధిస్తున్నారన్న ఫిర్యాదులపై ఆమె అధికారులనడిగి ఆరా తీశారు. గత వైకాపా ప్రభుత్వంలో చేసిన తప్పిదాలకు ఇప్పటి డీలర్లు, ప్రజలు ఎందుకు ఇబ్బంది పడాలని ప్రశ్నించారు. ఇక నుంచి బఫర్ తో సంబంధం లేకుండా డీలర్లకు పూర్తి కోటా బియ్యం సరఫరా చేయాలని ఆదేశించారు. అలాగే డీలర్లు కూడా రేషన్ కార్డు దారునికి తూకం తక్కువ లేకుండా బియ్యం అందించాలన్నారు. చాలా మంది పేదలకు రేషన్ బియ్యం ఆకలి తీరుస్తోందని.. ఇలాంటి చోట తూకాలు తక్కువ ఇస్తూ ఇబ్బంది పెట్టవద్దన్నారు. ఇలాంటివి తన దృష్టికి వస్తే కచ్చితంగా డీలర్ షిప్ రద్దు చేసేందుకు కూడా వెనుకాడమని స్పష్టం చేశారు....

### రెవెన్యూ సమస్యలపై ఎమ్మెల్యే సునీత స్పందన

చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతతో పాటు తహసీల్దార్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. పలు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యల్ని చెప్పుకున్నారు. ఇందులో ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయి. అలాగే ఇళ్ల పట్టాలు, ఇళ్ల నిర్మాణం గురించి అర్జీలు ఇచ్చారు. భూసమస్యల్లో ఫ్రీ హోల్డ్, చుక్కల భూములు, అన్నదమ్ముల మధ్య భూ సమస్యలు వంటివి వచ్చాయి. ప్రతి అర్జీదారుడు చెప్పిన సమస్యను ఎమ్మెల్యే సునీత ఓపిగ్గా విన్నారు. కొన్ని సమస్యలకు ఎందుకు పరిష్కారం చూపలేదని రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. ఎవరైనా ఒక సమస్య మీద వస్తే.. దాని పై వెంటనే స్పందించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై అప్పటికప్పుడు పరిష్కారం చూపకపోతే.. అవి క్రమంగా పెద్దవి అవుతాయన్నారు. అన్నదమ్ముల మధ్య పరిష్కారాలు కుటుంబసభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో చర్చించి పరిష్కరించుకుంటే బాగుంటుందన్నారు. ఇలాంటి వాటిని కోర్టుల వరకు తీసుకెళ్లి సమస్యల్ని పెద్దవి చేసుకోవద్దన్నారు. చుక్కల భూములు, ఫ్రీ హోల్డ్ వంటి వాటిని నిశితంగా పరిశీలించి రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపాలన్నారు. త్వరలోనే అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేక చొరవ చూపుతున్నారు

## ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి వెంటనే పరిష్కారం ఉంటుంది

## అర్బన్ టిడిపి కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ లో టీడీపీ నాయకులు

## ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం



అనంతపురం : ప్రజా సమస్యల పరిష్కారాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక చొరవ చూపుతున్నారని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు. నగరంలో వివిధ కాలనీలకు సంబంధించిన ప్రజలు తమ సమస్యల్ని చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు ఓపిగ్గా విని అర్జీలు స్వీకరించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. ఇంకా పరిష్కారం కానీ వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా నిత్యం ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపిస్తున్నారని మరికొన్నింటికీ అవసరమైన నిధులు తీసుకొచ్చి పనులు చేపడుతున్నారన్నారు. ప్రజలకు జవాబుదారీగా పని చేసే ప్రభుత్వం ఇప్పుడు ఉందని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, అధికార భాషా సంఘం మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, పరమేశ్వర్, పోతుల నరసింహులు, కడియాల కొండన్న, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి, వడ్డే హరి, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జె.యం, బాషా, ఎస్టీ ఎల్ నగర అధ్యక్షుడు మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ :

## టిటిడి ఈవో జె. శ్యామలరావు

## శ్రీవారి సేవలో వివిధ రంగాల నిపుణుల భాగస్వామ్యం



తిరుమల : తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు సేవలు అందిస్తున్న శ్రీవారి సేవకులకు మరింత మెరుగైన శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని టిటిడి ఈవో జె. శ్యామల రావు అధికారులను ఆదేశించారు. తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శుక్రవారం అధికారులతో ఆయన సమీక్ష, సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ముఖ్యంగా దక్షిణ భారత దేశం నుంచి శ్రీవారి సేవ చేసేందుకు శ్రీవారి సేవకులు అధిక సంఖ్యలో తిరుమల వస్తున్నారని వారందరికి ప్రణాళికా బద్ధంగా శిక్షణ ఇచ్చి అత్యుత్తమ సేవకులుగా తీర్చి దిద్దేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాక మెడికల్, విద్య, ఇంజనీరింగ్, ఐటీ, క్యాటరింగ్, కల్చరల్, గోసేవ తదితర రంగాల నుండి నిపుణులను శ్రీవారి సేవలో భాగస్వామ్యం చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ప్రవాసాంధ్రులు కూడా శ్రీవారి సేవ చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందుకుగాను ఐటీ అప్లికేషన్ లో అవసరమైన మార్పులు చేయాలన్నారు.ఇప్పటికే మరింత మెరుగైన శ్రీవారి సేవపై శిక్షణ కోసం పుట్టపర్తి, ఈశా పౌండేషన్ , ఆర్ట్ ఆఫ్ లివింగ్ తదితర సంస్థల నుండి అభిప్రాయాలను సేకరించారని, సదరు నిపుణుల అభిప్రాయాలను క్రోడీకరించాలని సూచించారు. శిక్షణలో మెడిటేషన్, యోగా, నైపుణ్యాభివృద్ధి, వైద్య సేవలు, సామర్థ్యాల పెంపు, అభిప్రాయ సేకరణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే శిక్షణ తీసుకున్న సీనియర్ శ్రీవారి సేవకులను మాస్టర్ ట్రైనర్స్ గా తీర్చిదిద్దాలని సూచించారు. శ్రీవారి మహాత్యం, తిరుమల ప్రాముఖ్యత, శ్రీవారి సేవ విధి, విధానాలు, సేవా నిరతి, మరింత నాణ్యమైన సేవలు, నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు తదితర అంశాలపై శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ శిక్షణ జిల్లా స్థాయిలోను, ప్రాంతీయ స్థాయిలలోను, తిరుమలలోను ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్, డీన్ అల్లాడి మోహన్, జీఎం ట్రాన్స్ ఫోర్ట్ శేషా రెడ్డి, అన్నదానం ప్రత్యేక అధికారి జీఎల్ ఎన్ శాస్త్రీ, డిప్యూటీ ఈవో రాజేంద్ర కుమార్, డివైసిఫ్ శ్రీనివాసులు, బర్డ్ వైద్యులు డా. రామమూర్తి, సీఎంవో డా. నర్మద తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతిలో సాగు చేయండి

## డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, : డ్రోన్ వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి అని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధికారులు ఆదేశించారు. స్థానిక సాయి ఆ రామమునందు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కిసాన్ డ్రోన్ వినియోగంపై గ్రూప్ కన్వీనర్, మరియు కో కన్వీనర్లకు బ్యాంకు మరియు వ్యవసాయ అధికారులతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం పుట్టపర్తి రూరల్ పరిధిలోని పోలీస్ పేరడ గ్రౌండ్ సమీపంలో పంట పొలాలలో డ్రోన్ వినియోగంపై జిల్లా కలెక్టర్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూవ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి డ్రోన్ ద్వారా పురుగు మందులు, ద్రవ ఎరువులు విత్తనాలు చల్లుకోవచ్చు,6-10 నిమిషాలలో ఒక ఎకరాకు పిచికారి, కేవలం 10 లీటర్ నీరు చాలు, పురుగు మందులు నివారణకు సమర్థవంతంగా పనిచేస్తాయి, విత్తనాలు కూడా వెదజల్లుకోవచ్చు తెలిపారు, గాలిలో 200 మీటర్ల వరకు ఎగురు గలదు డ్రోగో టెక్నాలిజీస్ డ్రోన్ ధర రూ.9.80 లక్షలుంటే రాయితీతో రూ.7.84 లక్షలతో అందిస్తారన్నారు. విహజ్ఞ టెక్నాలజీస్ వారి డ్రోన్ ధర రూ.9.81 లక్షలుంటే రాయితీతో రూ.7,84,800కే ఇస్తారన్నారు. రైతులకు దీనిపై పూర్థి స్థాయిలో అవగాహన కల్పించి, ఆధునిక పద్ధతుల్లో వ్యవయసాయాన్ని వృద్ధి చేసుకునేలా చూడాలని ఆయన పేర్కొ న్నారు. డ్రోన్లు వాడకం, డ్రోన్ అకౌంట్స్ ప్రారంభించడానికి లోన్లు మంజూరు, సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులకు రాయితీ అందించడం జరుగుతుంది. స్వయం మహిళా సంఘాల గ్రూపులు కూడా డ్రోన్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏవో సుబ్బారావు, డిఆర్డిఏ పిడి నర్సయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, సెరికల్చర్ అధికారి పద్మావతమ్మ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్, రైతులు, కంపెనీ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగమెరిగిన సత్యం మూవీ రివ్యూ



రవితేజ మేనల్లుడు అవినాశ్ వర్మ హీరోగా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. తెలంగాణ గ్రామీణ ప్రాంతం నేపథ్యంలో వస్తున్న ఈ సినిమాకు పాలె తిరుపతి దర్శకత్వం వహించాడు. విజయభాస్కర్ ఈ సినిమాకు నిర్మించాడు. అందరూ కొత్త వాళ్లతో తెలంగాణ పల్లెల్లో తెరకెక్కించిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. మరి ఈ సినిమా ఎలా ఉందో ఒకసారి చూద్దాం..ెలంగాణలోని ఓ చిన్న ఊరులో నివసించే సత్యం అనే యువకుడి చుట్టూ ఈ కథ నడుస్తోంది. అతని జీవితం సాదాసీదాగా కనిపించినా, ఆ లోతుల్లో ఆత్మవిశ్వాసం, ప్రేమ, బాధ, త్యాగం మిళితమై ఉంటాయి. సత్యం కథ కేవలం ఒక వ్యక్తి గాథ కాదు%ి% అది ఒక ఊరి జీవితం, ఒక భూమి మనసు. సత్యం చుట్టూ నడిచే పాత్రలన్నీ మనం ఎక్కడో ఓ మూల చూసినట్టే ఉంటాయి. చిన్న చినమ్మతో అతని బంధం, గ్రామంలోని రాజకీయాలు, మనిషి విలువలపై వచ్చిన సవాళ్లు %-% ఇవన్నీ కథలో బలంగా రూపుదిద్దుకున్నాయి.

**ఎలా ఉందంటే..**

ఫస్టాఫ్‌లోని ప్రతి సీన్‌లోనూ ఊరి వాతావరణం, భాష, ఆచారాలు చూపించిన విధానం తెలంగాణ మట్టి వాసనను చూపిస్తాయి. సహజమైన పల్లె హాస్యంతో పాటు హృదయాన్ని తాకే భావోద్వేగ సన్నివేశాలతో ప్రథమార్థం నడుస్తుంది. సెకండాఫ్‌లో కథ ఎమోషనల్‌గా మలుపు తిరుగుతుంది. సత్యం జీవితంలో వచ్చిన తిరుగుబాటు, తాను నిలిచిన విలువలు, చివరికి ఊరిని ఒక కొత్త దిశలో తీసుకెళ్లే అతని కృషిని దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు.

క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ హైపాయింట్ సినిమాకు హృదయం లాంటి భాగం. సత్యం ఏడిచినప్పుడు థియేటర్‌లో ప్రతి ఒక్కరు మనసులోనైనా ఏడుస్తారు. అంతటి బలమైన భావోద్వేగంతో కథ ముగుస్తుంది. సినిమా చూస్తున్న ప్రేక్షకుడు చివరికి థియేటర్ బయటకు వస్తున్నప్పుడు రెండు కన్నీటి చుక్కలతోనే వెళతాడు.

**విశ్లేషణ:**

“జగమెరిగిన సత్యం” సినిమా ఓ జీవన చిత్రణ. ఇందులో గ్లామర్ ఉండకపోవచ్చు, కానీ నిజాయితీ మాత్రం వెన్నుదన్నుగా ఉంది. కథ, పాత్రలు, నటన, సినిమాటోగ్రఫీ అన్నీ సహజత్వంతో నిండిపోయి ఉంటాయి. సినిమాలో ప్రతి ఒక్కరిలో మన ఊరి మనిషిని చూస్తాం. ఈ సినిమాతో రవితేజ మేనల్లుడు అవినాశ్ వర్మ హీరోగా పరిచయమయ్యాడు. చిన్న చిన్నమ్మ పాత్ర సినిమాకే హైలెట్‌గా చెప్పొచ్చు. సత్యం పాత్రలో ఆయన మంచి భావోద్వేగాన్ని పలికించాడు. విజువల్స్, డైలాగులు బాగున్నాయి. అయితే కొన్నిచోట్ల కథనం నెమ్మదిగా సాగుతుంది. దీంతో ప్రేక్షకుడు బోరింగ్‌గా ఫీలవుతాడు. దర్శకుడు పాలె తిరుపతికి ఇది మొదటి సినిమా అయినా అద్భుతంగా తెరకెక్కించాడు. ఇది డైరెక్టర్‌కు బెస్ట్ డెబ్యూ అని చెప్పొచ్చు. పాటలు, బీజీఎం ఆకట్టుకుంటాయి. ఈ సినిమాకు అంతా కొత్త వాళ్లే అయినప్పటికీ ప్రొడ్యూసర్ వాళ్లపై నమ్మకంతో బాగానే ఖర్చు పెట్టాడు.

## ప్రియదర్శి ‘సారంగపాణి జాతకం’..
# థియేటర్లలో నవ్వులే నవ్వులు!

నటీనటులు: ప్రియదర్శి, రూప కొడువాయూర్, వీకే నరేశ్, తనికెళ్ల భరణి, అవసరాల శ్రీనివాస్, వెన్నెల కిశోర్, హర్ష చెముడు తదితరులు



దర్శకత్వం: మోహనకృష్ణ ఇంద్రగంటి నిర్మాత: శివలెంక కృష్ణప్రసాద్ నిర్మాణ సంస్థ: శ్రీదేవి మూవీస్ సినిమాటోగ్రఫీ: పీజీ విందా సంగీత దర్శకుడు: వివేక్ సాగర్ ఎడిటర్: మార్తాండ్ కె వెంకటేష్ విడుదల తేదీ: ఏప్రిల్ 25, 2025 ఇటీవలే కోర్ట్ మూవీతో సూపర్ హిట్ అందుకున్న ప్రియదర్శి మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు వచ్చారు. కోర్టు సక్సెస్ ఎంజాయ్ చేస్తుండగానే మరో మూవీ థియేటర్లలో పడిపోయింది. వరుస సినిమాలతో ఫుల్ స్పీడ్‌లో ప్రియదర్శి నటించిన తాజా చిత్రం సారంగపాణి జాతకం. ఈ ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను టాలీవుడ్ సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించారు. ఇవాళ థియేటర్లలో విడుదలైన సారంగపాణి జాతకం ప్రేక్షకులను నవ్వించిందా? లేదా? అనేది రివ్యూలో చూద్దాం.

**సారంగపాణి జాతకం కథేంటంటే..**



సారంగ(ప్రియదర్శి) ఓ కార్ల కంపెనీలో సేల్స్ మెన్. చిన్నప్పటి నుంచి యావరేజ్ మార్కులతో పాసైన సారంగకు ఆ జాబ్ సాధించడం గొప్పే అని సారంగ తల్లిదండ్రుల ఫీలింగ్. ముఖ్యంగా ఇదంతా మనోడి జాతకం తెగ నమ్మేస్తుంటారు. అలా చిన్నప్పటి నుంచి జాతకాలపై సారంగకు పూర్తి నమ్మకం ఏర్పడుతుంది. అయితే ?అదే కంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తోన్న మైథిలి(రూప కొడువాయూర్)తో మన సారంగకు లవ్ మొదలవుతుంది. ఆమెకు సారంగ ప్రపోజ్ చేద్దాం అనుకునేలోపే మైథిలినే ఊహించని సర్‌ప్రైజ్ ఇస్తుంది. అలా ఇద్దరి మధ్య లవ్ ట్రాక్ మొదలై చివరికీ పెళ్లి వరకు తీసుకెళ్తుంది. అంతా ఓకే అనుకుంటుండగానే సారంగకు చేతి రేఖలు చూసి భవిష్యత్తును డిసైడ్ చేసే జిగ్గేశ్వర్(అవసరాల శ్రీనివాస్)ను అనుకోకుండా కలుస్తాడు. ఆయన చేతిరేఖల జాతకంలో ఫేమస్ కావడంతో అతని వద్దకు సారంగ వెళ్తాడు. ఆ తర్వాత సారంగ చేయి చూసిన జిగ్గేశ్వర్ (అవసరాల శ్రీనివాస్) చేతి రేఖలు చూసి అతని జాతకంలో ఉన్న ఓ షాకింగ్ విషయం చెప్తాడు. ముందు నుంచి జాతకాలు తెగ నమ్మే సారంగ ఆ విషయం తెలుసుకుని తెగ బాధపడిపోతుంటాడు. ఆ పని పూర్తయ్యాకే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఈ విషయంలో తన ఫ్రెండ్ చందు(వెన్నెల కిశోర్) సాయం కోరతాడు. ఇద్దరు కలిసి సారంగ జాతకం ప్రకారం ఆ పని కోసం తమ మాస్టర్ మైండ్స్‌తో స్కెచ్ వేస్తారు. మరి అది వర్కవుట్ అయిందా? అసలు సారంగ జాతకంలో ఉన్న ఆ షాకింగ్ విషయం ఏంటి? దాని కోసం చందుతో కలిసి వేసిన ప్లాన్స్ సక్సెస్ అయ్యాయా? చివరికీ సారంగ.. తన ప్రియురాలు మైథిలిని పెళ్లి చేసుకున్నాడా? అనేది తెలియాలంటే సారంగపాణి జాతకం చూడాల్సిందే. సాధారణంగా మనదేశంలో జాతకాలంటే జనాలకు ఎంత పిచ్చో అందరికీ తెలిసిందే. మన గ్రామాల్లో అయితే ఇలాంటివీ విపరీతంగా నమ్మేస్తుంటారు. అలా జాతకాలను తెగ నమ్మేసే ఓ యువకుడి స్టోరీనే మన ముందుకు తీసుకొచ్చారు మోహనకృష్ణ ఇంద్రగంటి. చేతి రేఖల జాతకం అనే కాన్సెప్ట్‌తో తీసుకొచ్చిన ఈ కథ ఆడియన్స్‌కు వివరించే విషయంలో డైరెక్టర్ సక్సెస్ అయ్యారు. ప్రేక్షకులను నవ్వించేందుకు జాతకం అనే కాన్సెప్ట్‌ను ఎంచుకోవడం ఈ సినిమాకు ప్లస్ పాయింట్. అలా ఫస్ట్ హాఫ్‌లో లవ్, కామెడీతో ఇంద్రగంటి కట్టిపడేశారు. ప్రతి సీన్‌లో పంచ్‌లు, ప్రాసలు, అక్కడక్కడ అడల్ట్ జోక్స్‌తో ప్రేక్షకున్ని నాన్‌స్టాప్‌గా నవ్వించేశారు డైరెక్టర్. తన జాతకం ప్రకారం జరగాల్సిన ఆ పనిని ముందే చేస్తే ఎలా ఉంటుంది? ఆ పని కోసం హీరో(సారంగ) ప్లాన్స్ చూస్తే థియేటర్లలో నవ్వుకోని వాళ్లు ఉండరేమో? అలా ఫస్ట్ హాఫ్‌లోనే తన కామెడీ పంచ్‌లతో సగటు ప్రేక్షకున్ని సీట్ నుంచి కదలకుండా చేసేశాడు. సరదాగా వెళ్తున్న కథలో ఓ సీరియస్‌నెస్ తెప్పించే ట్విస్ట్ ఇ?చ్చిన ఇంద్రగంటి ఇంటర్వెల్ బ్యాంగ్ పడేశాడు. ఫస్ట్ హాఫ్‌తోనే ప్రేక్షకులను తెగ నవ్వించేసిన డైరెక్టర్.. సెకండాఫ్‌లో కొత్త పాత్రలతో కథను మరింత ఇంట్రెస్టింగ్‌గా మార్చేశాడు. కొత్త క్యారెక్టర్స్‌తో ఎక్కడా బోర్ కొట్టకుండా కామెడీని మరో రేంజ్‌కు తీసుకెళ్లాడు. హర్ష చెముడు, ప్రియదర్శి, వెన్నెల కిశోర్ చేసే కామెడీ ఆడియన్స్‌కు హిలేరియస్‌గా అనిపిస్తుంది. సెకండాఫ్‌లో కథ మొత్తం ఓ హోటల్ చుట్టే ప్లాన్ చేశాడు డైరెక్టర్. హోటల్‌లో జరిగే సన్నివేశాలు ప్రేక్షకుల ఊహకందేలా ఉన్నప్పటికీ కామెడీతో ప్రేక్షకుడిని కట్టిపడేయడంలో ఇంద్రగంటి ఫుల్ సక్సెస్ అయ్యారు. సెకండాఫ్‌లో తనికెళ్ల భరణి(అహోబిలం రావు) ఎంట్రీతో ఆడియన్స్‌లో మరింత ఆసక్తి పెంచేశాడు. కథలో ఊహించని ట్విస్ట్‌లతో ఎక్కడా కూడా ప్రేక్షకుడికి బోరింగ్ అనే పదం గుర్తు రాకుండా చేశాడు దర్శకుడు. జాతకం అనే కాన్సెప్ట్‌తో ఇంద్రగంటి చేసిన కామెడీ.. రోటీన్ కంటే భిన్నంగా ఉందని సినిమా చూసిన ప్రతి ప్రేక్షకుడు ఫీలవుతాడు. క్లైమాక్స్‌లో వచ్చే ఓ సీరియస్ సీన్‌లోనూ నవ్వులు పూయించడం ఆయనకే సాధ్యమైంది. సందర్భాన్ని బట్టి అక్కడక్కడా కొన్ని అభ్యంతరకర పదాలు వాడినప్పటికీ.. కామెడీ ఎంటర్‌టైనర్‌గా కావడంతో ప్రేక్షకులు అంతగా ఇబ్బందే పడే లా అయితే లేవు. ఓవరాల్‌గా జాతకం అనే కాన్సెప్ట్‌తో డైరెక్టర్ చేసిన కామెడీ తీరు ప్రతి ప్రేక్షకుడిని ఆకట్టుకునేలా ఉందనడంలో సందేహం లేదు. ఎవరైనా ఫ్యామిలీతో కలిసి కడుపుబ్బా నవ్వాలనుకుంటే మీరు కూడా సారంగపాణి జాతకంపై ఓ లుక్కేయండి.

**ఎవరెలా చేశారంటే..**

ప్రియదర్శి నటన, కామెడీ టైమింగ్‌తో మరోసారి అదరగొట్టేశాడు. మిస్టర్ ప్రెగ్నెట్ హీరోయిన్ రూప మరోసారి తన అందం, నటనతో మరోసారి ప్రేక్షకులను కట్టిపడేసింది. వెన్నెల కిశోర్, అవసరాస శ్రీనివాస్, హర్ష చెముడు, వీకే నరేశ్, తనికెళ్ల భరణి తమ పాత్రల్లో ఆడియన్స్‌ను అలరించారు. సాంకేతికత విషయానికొస్తే పీజీ విందా సినిమాటోగ్రఫీ బాగుంది. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటింగ్ ఫర్వాలేదు. కొన్ని సీన్స్ మరింత క్రిస్పీగా కట్ చేసి ఉంటే ఇంకా బాగుండేది. వివేక్ సాగర్ నేపథ్యం సంగీతం ఆకట్టుకునేలా ఉంది. నిర్మాణ విలువలు శ్రీదేవి మూవీస్ సంస్థకు తగినట్లుగా ఉన్నతంగా ఉన్నాయి.

## డియర్ ఉమ' రివ్యూ..
# సమాజాన్ని మేల్కొపే చిత్రం




తెలుగు చిత్రసీమలో తెలుగమ్మాయిలు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. హీరోయిన్‌గా మెరిసేందుకు చాలా కష్టపడుతుంటారు. అలాంటిది సుమయ రెడ్డి అయితే తన తొలి ప్రయత్నంలోనే హీరోయిన్‌గా, రచయితగా, నిర్మాతగా భిన్న పాత్రల్ని పోషించింది. ‘డియర్ ఉమ’ అంటూ ఏప్రిల్ 18న వచ్చిన ఈ చిత్రం రొమాంటిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కించారు. పృథ్వీ అంబర్, సుమయ రెడ్డి హీరోహీరోయిన్లుగా నటించిన ఈ చిత్రాన్ని సాయిరాజేష్ మహాదేవ్ దర్శకత్వం వహించాడు. మరి ఈ సుమయ రెడ్డి తొలి ప్రయత్నం ఎలా ఉందో ఈ రివ్యూలో తెలుసుకుందాం. గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన ఉమ (సుమయ రెడ్డి) వైద్య విద్యను పూర్తి చేసి సొంతంగా ఓ హాస్పిటల్ నిర్మించి తండ్రి కలను నెరవేర్చాలని అనుకుంటుంది. మరోవైపు దేవ్‌కు(పృథ్వీ అంబర్) మ్యూజిక్ అంటే చాలా ఇష్టం. భవిష్యత్‌లో రాక్‌స్టార్ కావాలని ఎన్నో కలలు కంటాడు. కానీ, చదువులో చాలా వెనుకపడిపోతాడు. తన కాలేజీ సమయంలో దేవ్ ఓ అమ్మాయిని ప్రేమిస్తాడు. అయితే, మ్యూజిక్ కారణంగానే దేవ్‌కు ఆ అమ్మాయి బ్రేకప్ చెప్పి వెళ్లిపోతుంది. ప్రేమలో విఫలమైన దేవ్ రాక్ స్టార్ అవ్వాలనే ప్రయత్నంలో అంతగా సక్సెస్ కాలేకపోతాడు. చిన్నా చితకా అవకాశాల కోసం గడపగడపకూ తిరుగుతుంటాడు. అలాంటి దేవ్‌కి ఓ సారి ఉమ డైరీ దొరుకుతుంది. తనకు గాయమై హాస్పిటల్లో జాయిన్ అయినప్పుడు తన జీవితం మారిందని.. అప్పటి నుంచే ఉమ జీవితం ఆగిపోయిందని తెలుసుకుంటాడు. అసలు ఉమకి ఏం జరిగింది..? ఉమ నేపథ్యం ఏంటి? ఉమ ఎక్కడి నుంచి వచ్చింది? ఏం చేస్తుండేది? అనే ప్రశ్నలతో సతమతం అవుతుంటాడు దేవ్. ఇక ఉమ కోసం దేవ్ చేసిన పోరాటం ఏంటి? ఉమతో దేవ్ ప్రేమ ప్రయాణం ఎక్కడి వరకు దారి తీస్తుంది? ఈ కథలో దేవ్ అన్న సూర్య (కమల్ కామరాజ్) పాత్ర ఏంటి..? అన్నది కథ. వైద్యం పేరుతో కార్పొరేట్ హాస్పిటల్స్ చేసే మోసాలకు లవ్‌స్టోరీని జోడించి డియర్ ఉమ కథను సుమయ రెడ్డి రాసుకుంది. ఈ కథను సాయి రాజేష్ దర్శకత్వం వహించారు. వైద్య రంగంలోని లోపాలను ఎత్తిచూపుతూ తెరకెక్కించాడు. ప్రస్తుత కాలంలో జరుగుతున్న కొన్ని సంఘటనలను గుర్తుచేస్తూ, సామాన్య ప్రేక్షకులకు కూడా అర్థమయ్యేలా కథను నడిపించారు. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా తెరకెక్కించడంలో దర్శకుడు సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు.

**ఎలా ఉందంటే..?**




రథన్ సంగీతం సినిమా మూడ్‌కు తగ్గట్టుగా ఉంది, అయితే, కొన్ని చోట్ల మరింత మెరుగ్గా ఉండాల్సింది. రాజ్ తోట కెమెరా వర్క్ సహజంగా ఉన్నప్పటికీ, కొన్ని ప్రత్యేకమైన షాట్స్ మిస్ అయినట్టు అనిపించవచ్చు. స్క్రీన్ ప్లే సినిమాకు ఒక బలంగా నిలిచింది, ముఖ్యంగా ఇంటర్వెల్, క్లైమాక్స్ ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తాయి. అయితే, క్లైమాక్స్‌లోని ఎమోషనల్ సన్నివేశాలు కొందరికి అతిగా అనిపించవచ్చు. పతాక సన్నివేశంలోని పాట సినిమా సందేశాన్ని స్పష్టంగా చెప్పినప్పటికీ, కథలో మరింత సహజంగా కలిసిపోయి ఉంటే బాగుండేది. మొత్తానికి, “డియర్ ఉమర్” ఒక మంచి ప్రయత్నం, కానీ కొన్ని అంశాలలో మరింత శ్రద్ధ పెడితే ఇది ఒక గొప్ప చిత్రంగా నిలిచేది. తొలి చిత్రమే అయినా సుమ చిత్ర ఆర్ట్స్, నిర్మాత సుమయ రెడ్డి గొప్ప కథను అందించడంలో సక్సెస్ అయ్యారు. డియర్ ఉమ చిత్రానికి సుమయ రెడ్డి ఆల్ రౌండర్ అని చెప్పుకోవచ్చు. మంచి కథను ఇవ్వడమే కాకుండా.. ఈ కథను అనుకున్నట్టుగా తీయడంలో ఖర్చు పెట్టిన నిర్మాతగానూ సుమయ రెడ్డి సక్సెస్ అయింది. సుమయ రెడ్డిలోని రచయిత, నిర్మాతకు వంద మార్కులు వేసుకోవచ్చు. ఇక నటిగా ఇంకాస్త మెరుగు పర్చుకోవాల్సి ఉంటుందేమో. తెరపై సుమయ రెడ్డి అందంగా కనిపించారు. హీరోగా పృథ్వీ అంబర్ యాక్షన్, ఎమోషన్ ఇలా అన్ని రకాల ఎమోషన్స్‌ను పలికించాడు. కమల్ కామరాజ్ పాత్ర సర్ ప్రైజింగ్‌గా ఉంటుంది. అజయ్ ఘోష్ పాత్ర రొటీన్ అనిపిస్తుంది. ఫైమా, లోబో, సప్తగిరి, భద్రం పోషించిన పాత్రలు అక్కడక్కడా నవ్విస్తాయి.

# మధురం మూవీ రివ్యూ..




నటీనటులు: ఉదయ్ రాజ్, వైష్ణవీ సింగ్, బస్ స్టాప్ కోటేశ్వర రావు, కట్టయ్య, ఎఫ్ఎం బాబాయ్, దివ్య శ్రీ, సమ్మ్యూ రెడ్డి తదితరులు డైరెక్టర్: రాజేష్ చికిలే నిర్మాత - ఎం. బంగర్రాజు సినిమాటోగ్రఫీ - మనోహర్ కొల్లి సంగీతం - వెంకీ వీణ ఎడిటర్ - ఎన్టీఆర్ విడుదల తేదీ ఏప్రిల్ 18, 2025 మధురం కథేంటంటే.. రామ్ (ఉదయ్ రాజ్), మధు (వైష్ణవీ సింగ్) ఒక రొమాంటిక్ కామెడీ సన్నివేశంలో కలుస్తారు. వారి అమాయకమైన హృదయాలు తక్షణమే ఒకరినొకరు ఆకర్షిస్తాయి. 10వ తరగతి అమ్మాయి, 9వ తరగతి అబ్బాయితో ప్రేమలో పడటం వల్ల ఈ యువ జంట అనేక ఇబ్బందులను ఎదుర్కొంటారు. చివరికీ వారి ప్రేమ కథ సక్సెస్ అవుతుందా? తల్లిదండ్రులు, సమాజం నుంచి వారు ఎదుర్కొనే సవాళ్లు ఏమిటి? వాటిని ఎలా అధిగమించారు? వాళ్లు తమ ప్రేమను గెలిచారా? అనే ప్రశ్నలకు సమాధానం తెలుసుకోవాలంటే మధురం చూడాల్సిందే!

**ఎలా ఉందంటే..**



మధురం టైటిల్ చూస్తే లవ్ స్టోరీ అని ఆడియన్స్‌కు గుర్తుపట్టేలా ఉంది. యవ్వనంలో చిగురించిన ప్రేమే కథాంశంగా తెరకెక్కించిన తీరు బాగుంది. మొదటి భావోద్వేగాల సున్నితత్వాన్ని, గోదావరి ప్రాంతం శాశ్వత సౌందర్యాన్ని తెరపై అందంగా ఆవిష్కరించారు డైరెక్టర్. గోదావరి దాదాపు ఒక పాత్రలా కనిపిస్తూ సినిమా సన్నివేశాలను మరింత ఉన్నతంగా ఆడియన్స్‌కు పరిచయం చేశారు. స్కూల్లో ఇద్దరు విద్యార్థుల ప్రేమ చుట్టే కథ అద్భుతంగా తీర్చిదిద్దారు. అందమైన కాన్సెప్ట్‌ను ఎంచుకొని, హృదయపూర్వకంగా అందించారు దర్శకుడు రాజేష్ చికిలే . కథ పరంగా సరళంగా ఉన్నప్పటికీ, 90ల తరం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. కొన్ని రిపీటెడ్ సన్నివేశాలు, రెండు భాగాల్లో కొంత లాగ్ కాస్త బోరింగ్‌గా అనిపిస్తుంది. కానీ దర్శకుడు రాజేష్ చికిలే అందించాలనుకున్న సందేశాన్ని ఇవి దెబ్బతీయలేదు. కథలో కొన్ని భాగాలు ప్రత్యేకంగా బలంగా ఉన్నాయి. ప్రధాన పాత్రల భావోద్వేగాన్ని ప్రేక్షకులు అనుభవించేలా చేస్తాయి. వెంకీ వీణ సంగీతం ఈ సినిమాకు ప్లస్. స్క్రీన్‌పై రెండు పాటలు మాత్రమే ఆకట్టుకున్నాయి. 90ల ప్రేమ కథలను ఇష్టపడే వారికి, గోదావరి సౌందర్యాన్ని ఆస్వాదించాలనుకునే వారికి ఈ చిత్రం ఒక మంచి ఎంటర్‌టైనర్‌గా నిలుస్తుంది.

**ఎవరెలా చేశారంటే..**

డెబ్యూ హీరో ఉదయ్ రాజ్ తన నటనతో మెప్పించారు. గతంలో ఆచార్య, ఆర్ఆర్ఆర్ వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఉదయ్.. తన నటనా నైపుణ్యాన్ని చాటాడు. వైష్ణవీ సింగ్‌త తన పాత్రలో ఆకట్టుకుంది. తన అందమైన రూపంతో, నటనతో ప్రేక్షకులను కట్టిపడేసింది. మిగిలిన నటీనటులు తమ పాత్రలో పరిధిలో అద్భుతంగా చేశారు. సాంకేతికత విషయానికొస్తే మనోహర్ కొల్లి సినిమాటోగ్రఫీ ఫర్వాలేదు. నందమూరి తారక రామారావు తన కత్తెరకు మరింత పని చెప్పాల్సింది. వెంకీ వీణ నేపథ్య సంగీతం బాగుంది. నిర్మాణ విలువలు సంస్థకు తగ్గట్టుగా ఉన్నతంగా ఉన్నాయి.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com